# Kṛṣṇa Yajurvedīya Taittirīya Saṃhita Vol. 7

With Telugu Commentary Vedārthadīpika

Translation, Commentary and Edited by

Ramavarapu Krishnamoorthy Sastry

T.T.D. Religious Publications Series No. 619

© All Rights Reserved

First Edition : 2003

Copies : 2000

Published by
Ajeya Kallam, I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati.

Printed at
Tirumala Tirupati Devasthanams Press,
Tirupati.

# ముందుమాట

వేదాలు విశ్వవిజ్ఞానా నిధులు. ధర్మార్థకామ మోక్షాలనే పురుషార్థాలకు వేదాలే మూలభూతాలు. భారతీయుల జీవనవిధానంలో వేదానికి మహోన్నత స్థానం ఉంది.

వేదకాలాన్ని నిర్ణయించడానికి చాలమంది చారిత్రక దృష్టితో పరిశీలన చేశారు. కాని కాల నిర్ణయం నిర్దేశించలేక పోయారు.

వేదవాఙ్మయం మీద అభిమానం ఉండి తెలుసుకోవాలనుకునే సామాన్య ప్రజలకు, విద్యార్థులకు వేదంలోని సారాంశం అందుబాటులో ఉండాలనీ, వేదతత్త్వం అందరికీ అర్థం అయ్యే విధంగా చెయ్యటానికి, అందరూ ప్రయత్నం చేయాలి. అందుకే ఋషిలైన సాయణాచార్యాదులు వేదాలకు భాష్యాలు వ్రాశారు. మాక్స్‌ముల్లర్ వంటి పాశ్చాత్య పండితులు వేదతత్త్వాన్ని అవగతం చేసుకోవడానికి పరిశ్రమించారు. మరి వేదార్థాన్ని తెలుగులోకి తీసుకు వస్తే ఆంధ్రప్రజానీకానికి మహోపకారమౌతుందనే ఉద్దేశ్యంతో తిరుమల తిరుపతి దేవస్థానం భావించి ఋగ్వేదాన్ని తెలుగులో పద్యరూపంలో వ్రాసిన ప్రచురించి అందించాయి. అథర్వణవేదం తెలుగులో అనువాదం ముద్రణసాగుతున్నం. ఐదు సంపుటాలు వెలువరించడం జరిగింది. యజుర్వేదాన్ని కూడ తెలుగులోకి తీసుకురావలనే సంకల్పంతో శరిమణి శ్రీ రామవరపు కృష్ణమూర్తిశాస్త్రిగారు ప్రతిపదార్థ తాత్పర్య మంత్రవినియోగ విశేషాలతో విపులంగా వ్రాసిన వేదార్థదీపికా వ్యాఖ్యానంతో కూడ కృష్ణయజుర్వేదాన్ని స్వరసహితంగవెలువరిస్తున్నాం. అందులో ఇది సప్తమ కాండము – పంచమ సంపుటం. ఇంతటితో సంహితాభాగం పూర్తి అయింది. ఆయన వ్రాసిన ప్రతిపదార్థవ్యాఖ్యల, ఆరణ్యక భాగాలు, ఉపనిషత్ భాగాలు ఇక నాలుగు సంపుటాలలో ప్రచురణకై సిద్ధముగా ఉన్నది. కాలక్రమేణ తెలుగుపాఠకులు అందుకోగలరు.

**కార్యనిర్వహణాధికారి**
తిరుమల తిరుపతి దేవస్థానములు,
తిరుపతి.

# విషయ సూచిక

## సప్తమ కాండము

### ప్రథమ ప్రపాఠకము


| విషయము | | పుట |
|---|---|---|
| జ్యోతిష్టోమము - దృష్టాంత త్రయము | ... | 1 |
| స్తోమముల సంభూయ కారిత్వ కథనము | ... | 9 |
| అతిరాత్ర విధ్యున్నయనము | ... | 11 |
| అంగిరస ద్విరాత్రాహీన విధికథనము | ... | 15 |
| గర్గ త్రిరాత్రాభిధానము | ... | 20 |
| సహస్ర తమ్యభిధానము | ... | 27 |
| సహస్ర తమ దానవిధి | ... | 34 |
| ఆత్రేయ చతూరాత్రాభిధానము | ... | 38 |
| జామదగ్న్య చతూరాత్రాభిధానము | ... | 41 |
| పంచరాత్రాభిధానము | ... | 43 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 48 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 50 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 52 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 53 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 54 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 55 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 56 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 57 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 59 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 62 |


### ద్వితీయ ప్రపాఠకము


| | | |
|---|---|---|
| షడ్రాత్రా కథనము | ... | 64 |
| సప్తరాత్ర కథనము | ... | 70 |
| అష్టరాత్ర కథనము | ... | 74 |
| నవరాత్ర కథనము | ... | 76 |
| దశరాత్ర కథనము | ... | 80 |

| | | |
|---|---|---|
| ఏకాదశరాత్ర కథనము | ... | 86 |
| ద్వాదశరాత్ర కథనము | ... | 90 |
| ద్వాదశరాత్ర కథనము | ... | 96 |
| ద్వాదశరాత్ర కథనము | ... | 105 |
| ద్వాదశరాత్ర కథనము | ... | 109 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 114 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 116 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 117 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 118 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 119 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 120 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 121 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 122 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 123 |
| అశ్వమేధ మంత్ర కథనము | ... | 124 |


## తృతీయ ప్రపాఠకము


| | | |
|---|---|---|
| ద్వాదశహ శేషవిశేష కథనము | ... | 126 |
| ద్వాదశహ శేషవిశేష కథనము | ... | 131 |
| త్రయోదశరాత్ర కథనము | ... | 133 |
| చతుర్దశరాత్ర కథనము | ... | 136 |
| అన్యచ్చతుర్దశరాత్ర కథనము | ... | 139 |
| పంచదశరాత్ర కథనము | ... | 144 |
| ద్వితీయ పంచదశ రాత్ర కథనము | ... | 147 |
| సప్తదశరాత్ర కథనము | ... | 151 |
| వింశతిరాత్ర కథనము | ... | 154 |
| ఏకవింశతిరాత్ర కథనము | ... | 157 |
| అశ్వమేధమంత్ర కథనము | ... | 163 |


## చతుర్థప్రపాఠకము


| | | |
|---|---|---|
| ప్రథమ చతుర్వింశతిరాత్ర కథనము | ... | 183 |
| ద్వితీయ చతుర్వింశతిరాత్ర కథనము | ... | 187 |
| త్రింశద్రాత్ర కథనము | ... | 194 |
| ద్వాత్రింశదాత్ర కథనము | ... | 201 |

| | | |
|---|---|---|
| త్రయస్త్రింశద్రాత్ర కథనము | ... | 205 |
| షట్త్రింశదాత్ర కథనము | ... | 210 |
| ఏకోనపంచాశద్రాత్ర కథనము | ... | 213 |
| సంవత్సరసత్ర కథనము | ... | 217 |
| ప్రాయణీయాఖ్య ప్రథమాహోభిధానము | ... | 223 |
| మాసగతాహ కథనము | ... | 226 |
| అశ్వమేధాంగ మంత్రములు | ... | 231 |
| అశ్వమేధాంగ మంత్రములు | ... | 233 |
| అశ్వమేధాంగ మంత్రములు | ... | 234 |


## పంచమ ప్రపాఠకము


| | | |
|---|---|---|
| సంవత్సర సత్ర కథనము | ... | 257 |
| ద్వాదశమాస ప్రయోగ వికల్పకథనము | ... | 265 |
| పృష్ఠ్యషడహవిషయ వికల్పాభిధానము | ... | 268 |
| ఉత్తర పక్షః ప్రకార విశేషాభిధానము | ... | 270 |
| గవామయనద్వయ విశేషాభిధానము | ... | 273 |
| అహరుత్సర్గభిధానము | ... | 277 |
| అహరుత్సర్గభిధానము | ... | 282 |
| సామవిశేష కథనము | ... | 287 |
| శతతంతు వీణాది కథనము | ... | 293 |
| దాసీనృత్య కథనము | ... | 297 |
| అశ్వమేధాంగ మంత్ర కథనము | ... | 299 |
| అశ్వమేధాంగ మంత్ర కథనము | ... | 301 |
| అశ్వమేధాంగ మంత్ర కథనము | ... | 303 |
| అశ్వమేధాంగ మంత్ర కథనము | ... | 304 |
| అశ్వమేధాంగ మంత్ర కథనము | ... | 306 |
| అశ్వమేధాంగ మంత్ర కథనము | ... | 309 |
| అశ్వమేధాంగ మంత్ర కథనము | ... | 310 |

అథ సప్తమకాణ్డే చతుర్థప్రపాఠకే ద్వావింశోऽనువాకః।

మూలము: (1) సితాయ స్వాహా౽సితాయ స్వాహా౽భిహితాయ స్వాహా౽నభిహితాయ స్వాహా యుక్తాయ స్వాహా౽యుక్తాయ స్వాహా సుయుక్తాయ స్వాహోద్యుక్తాయ స్వాహా విముక్తాయ స్వాహా ప్రముక్తాయ స్వాహా వఞ్చతే స్వాహా పరివఞ్చతే స్వాహా సంవఞ్చతే స్వాహా౽నువఞ్చతే స్వాహోద్వఞ్చతే స్వాహా యతే స్వాహా ధావతే స్వాహా తిష్ఠతే స్వాహా సర్వస్మై స్వాహా (1)॥ [సితాయ స్వా త్రిగ్ంశత్।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే చతుర్థప్రపాఠకే ద్వావింశోऽనువాకః॥

## వేదార్థదీపికా

అవతారిక:- ఏకవింశానువాకమునందు అన్నహోమములును సంతత్యాఖ్య హోమములును అభిహితములైనవి. ద్వావింశానువాకమునందు అన్నహోమములును ప్రముక్తి నామక హోమములు చెప్పబడుచున్నవి.

(1) అర్థము:- సితాయ = తెల్లని యశ్వము కొఱకు, స్వాహా = ఈ యన్నహవిస్సు హుతమగుగాక. అసితాయ = నల్లని యశ్వము కొఱకు, స్వాహా. ఇచట సితాసిత శబ్దములచే అశ్వగతమైన బంధాబంధములు వివక్ష చేయబడినవి.
అభిహితాయ = రశనాదులచే బంధింపబడినట్టి యశ్వము కొఱకు, స్వాహా. అనభిహితాయ = రశనాదులయందు బంధింపబడని యశ్వము కొఱకు, స్వాహా. యుక్తాయ = రథమునందు సంయోజనము చేయబడిన యశ్వము కొఱకు, స్వాహా. అయుక్తాయ = రథమందు

సంబోధితములు/ కాని/ యశ్వము కొఱకు/ స్వాహా./ సుయుక్తాయ = రథమందు/ బాగుగ/ కూర్పబడిన/ యశ్వము కొఱకు/ స్వాహా./ ఉద్యుక్తాయ = యుల్లంఘించిన/ యశ్వము కొఱకు,/ స్వాహా./ విముక్తాయ = విశేషముగ/ విడువబడిన/ యశ్వము కొఱకు/ స్వాహా./ ప్రముక్తాయ = ప్రకృష్టముగ/ విడువబడిన/ యశ్వము కొఱకు,/ స్వాహా./


వంచ్యతే = అశ్వము పైని/ ఆరోహించినవానిచే/ ప్రేరితమైన/ యశ్వము కొఱకు,/ స్వాహా./ పరివంచ్యతే = అంతటను/ ప్రేరితమైన/ యశ్వము కొఱకు/ స్వాహా./ సంవంచ్యతే = బాగుగ/ ప్రేరితమైన/ యశ్వము కొఱకు,/ స్వాహా/ అనువంచ్యతే = వెనువెంటనే/ ప్రేరితమైన/ యశ్వము కొఱకు,/ స్వాహా./ ఉద్వంచ్యతే = పైకి/ ప్రేరితమైన/ యశ్వము కొఱకు/ స్వాహా./ యతే = స్వేచ్ఛగ/ ప్రయత్నించిన/ యశ్వము కొఱకు,/ స్వాహా./ ధావతే = పరుగెత్తుచున్న/ యశ్వము కొఱకు,/ స్వాహా./ తిష్ఠతే = నిలుచుచున్న/ యశ్వము కొఱకు,/ స్వాహా./ సర్వస్మై = సర్వవిధములు/ కల/ యశ్వము కొఱకు,/ స్వాహా.

తాత్పర్యము:- సిలాసిలాది/ విశేషణ/ విశిష్టమైన/ యశ్వము కొఱకు/ అన్నరూప/ హవిస్సు/ హుతమగుగాక./ సిలాది/ శబ్దములు/ యశ్వమునందు/ వివరించబడినవి./ సిలాసిల/ శబ్దములచే/ ఆరోహణ/ కాలీనమైన/ బంధాబంధములు/ వివక్షచేయబడినవి./ ఆఖుతాలాన్ భవాల/ శబ్దములచే/ రశనాయుగ్మమునందలి/ బంధాబంధములు/ వివక్షచేయబడినవి./ యుక్తాది/ పదపంచకముచే/ రథ/ యోజన/ విశేషములు/ వివక్షితములు/ ఐనవి./ విముక్త/ ప్రముక్త/ శబ్దములచే/ మోచన/ విశేషములు/ వివక్షితములు/ ఐనవి./ వంచ్యాది శబ్దపంచకముచే/ గమన/ ప్రకార/ విశేషములు/ వివక్షితములు/ ఐనవి./ యతాది శబ్దములచే/ స్వేచ్ఛాకృత/ గమన/ ప్రకార/ విశేషములు/ వివక్షితములు/ ఐనవి./ ఈ/ ఏకోనవింశతి/ మంత్రములతో/ ప్రత్యేకమైన/ హోమము/ చేయదగినది.

ద్వావింశానువాకము/ సమాప్తము.

సప్తమాష్టకమునందు/ చతుర్థప్రపాఠకము/ సమాప్తము.

# అంకితము



శ్రీ వేంకటాద్రి వాసో౽యశ్శరణాగత వత్సలః,
వేదార్థ దీపికా మేతాం మద్వ్యాఖ్యాం స్వీకరోతు సః.

సకల స్థావర జంగమాత్మక జగత్సర్గ స్థితి ధ్వంస కా
రకుఁ డార్తావనుఁ డిందిరావరుఁడు ధర్మస్థాపకుం డాగమ
ప్రకర స్తుత్యుఁడు శ్రీనివాసునకు శశ్వద్భక్తి వేదార్థదీ
పిక నర్పించెద మమ్ముఁ బ్రోచుటకునై వేవేల దండమ్ములన్.

ఆగమార్థ దీపికాఖ్యలఁ జెలువారు
ఆరుసంపుటమ్ము లంకితమ్ము
సలిపినాఁడ నీకు సప్తమ కాండమ్ము
వ్యాఖ్య దీని గొనుమ! వనరుహాక్ష!

రామవరపు కృష్ణమూర్తి శాస్త్రి

# అథ సప్తమం కాణ్డమ్

## తత్ర ప్రథమ ప్రపాఠకే ప్రథమోఽనువాకః

### హరిః ఓమ్

మూలము : [1]ప్రజననం జ్యోతి రగ్ని ర్దేవతానాం జ్యోతి ర్విరాట్ఛన్దసాం జ్యోతి ర్విరాడ్వాచోఽగ్నౌ సం తిష్ఠతే విరాజమభి సం పద్యతే తస్మాత్తజ్జ్యోతి రుచ్యతే [2]ద్వౌ స్తోమౌ ప్రాతఃసవనం వహతో యథా ప్రాణశ్చాపానశ్చ ద్వౌ మాధ్యందినగ్ం సవనం యథా చక్షుశ్చ శ్రోత్రం చ ద్వౌ తృతీయసవనం యథా వాక్చ ప్రతిష్ఠా చ పురుషసంమితో వా ఏష యజ్ఞోఽస్థూరిః (౧) [3]యం కామం కామయతే తమేతేనాభ్యశ్నుతే సర్వగ్ం హ్యస్థూరిణాఽభ్యశ్నుతే [4]ఽగ్నిష్టోమేన వై ప్రజాపతిః ప్రజా అసృజత తా అగ్నిష్టోమేనైవ పర్యగృహ్ణాత్తాసాం పరిగృహీతానా మశ్వతరో ఽత్యప్రవత తస్యాఽనుగ్రహాయ రేత ఆఽదత్త తద్గర్దభే న్యమార్ట్తస్మా ద్గర్దభో ద్విరేతా అథో ఆహు ర్వడబాయాం న్యమార్డితి తస్మాద్వడబా ద్విరేతా అథో ఆహు రోషధీషు (౨) న్యమార్డితి తస్మాదోషధయోఽనభ్యక్తా రేభన్త్యథో ఆహుః ప్రజాసు న్యమార్డితి తస్మాద్యమౌ జాయేతే తస్మాదశ్వతరో న ప్ర జాయత ఆత్తరేతా హి తస్మాద్బ ర్హిష్యనవక్లృప్తః సర్వవేదసే వా సహస్రే వాఽవక్లృప్తోఽతి హ్యప్రవత [5]య ఏవం విద్వానగ్నిష్టోమేన యజతే ప్రాజాతాః ప్రజా జనయతి పరి ప్రజాతా గృహ్ణాతి తస్మాదాహు ర్జ్యేష్ఠయజ్ఞ ఇతి (3) ప్రజాపతి ర్వావ జ్యేష్ఠః స హ్యేతేనాగ్రే ఽయజత [6]ప్రజాపతి

రకామయత ప్రజాయేయేతి స ముఖతః త్రివృతం నిరమిమీత తమగ్నిర్దేవతాఽన్వసృజ్యత గాయత్రీ
ఛన్దో రథన్తరగ్ం సామ బ్రాహ్మణో మనుష్యాణామజః పశూనాం తస్మాత్తే ముఖ్యా ముఖతో హ్యసృజ్యన్త
[7]రసో బాహుభ్యాం పఞ్చదశం నిరమిమీత తమిన్ద్రో దేవతాఽన్వ సృజ్యత త్రిష్టుప్ఛన్దో బృహత్ (౪)సామ
రాజన్యో మనుష్యాణామవిః పశూనాం తస్మాత్తే వీర్యావన్తో వీర్యాద్ధ్యసృజ్యన్త [8]మధ్యతః సప్తదశం
నిరమిమీత తం విశ్వే దేవా దేవతా అన్వసృజ్యన్త జగతీ ఛన్దో వైరూపగ్ం సామ వైశ్యో మనుష్యాణాం
గావః పశూనాం తస్మాత్త ఆద్యా అన్నధానాద్ధ్యసృజ్యన్త తస్మాద్భూయాగ్ంసోఽన్యేభ్యో భూయిష్ఠా హి
దేవతా అన్వసృజ్యన్త [9]పత్త ఏకవిగ్ంశం నిరమిమీత తమనుష్టుప్ఛన్దః(౫)అన్వసృజ్యత వైరాజగ్ం సామ
శూద్రో మనుష్యాణామశ్వః పశూనాం తస్మాత్తౌ భూతసఙ్క్రామిణావశ్వశ్చ శూద్రశ్చ తస్మాచ్ఛూద్రో
యజ్ఞేఽనవక్లృప్తో న హి దేవతా అన్వసృజ్యత తస్మాత్పాదావుప జీవతః పత్తో హ్యసృజ్యేతాం [10]ప్రాణా వై
త్రివృదర్ధమాసాః పఞ్చదశః ప్రజాపతిః సప్తదశ స్త్రయ ఇమే లోకా అసావాదిత్య ఏకవిగ్ంశ ఏతస్మిన్వా
ఏతే శ్రితా ఏతస్మిన్ప్రతిష్ఠితా య ఏవం వేదైతస్మిన్నేవ శ్రయత ఏతస్మిన్ప్రతి తిష్ఠతి (౬)॥

[అస్థారి రోషధీషు జ్యేష్ఠయజ్ఞ ఇతి బృహదనుష్టుప్ఛన్దః ప్రతిష్ఠితా నవ చ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమ ప్రపాఠకే ప్రథమోఽనువాకః ॥౧॥

## వేదార్థదీపిక

అవతారిక : బ్రాహ్మణ శేషములైన అనువాకములయొక్క అర్థములను నిరూపించుటతో షష్ఠకాండము ముగిసినది. జ్యోతిష్టోమాది యాగములు ఈ సప్తమకాండమునందు విధింపఁబడుచున్నవి. ఈ ప్రథమానువాకమునందు జ్యోతిష్టోమ యాగము విధింపఁబడుచున్నది. తద్విధికి ముందు ఆ జ్యోతిష్టోమమునకుఁగల జ్యైష్ఠ్యము దృష్టాంత త్రయముతో నివట ప్రదర్శింపఁబడుచున్నది.

(మనుష్యాణామ్=మనుష్యులలో,) ప్రజననమ్=ప్రజోత్పాదనము, జ్యోతిః=జ్యోతిస్సు, దేవానామ్=దేవతలలో, అగ్నిః=అగ్ని, జ్యోతిః=జ్యోతిస్సు, ఛన్దసామ్=ఛందస్సులలో, విరాట్=విరాట్ఛందస్సు, జ్యోతిః=జ్యోతిస్సు. విరాట్ వాచః=విరాట్ఛందస్సు నందలి అక్షరముల సంబంధినియగు దశ సంఖ్య, అగ్నౌ=అగ్ని సంబంధమైన యజ్ఞాయజ్ఞియ స్తోత్రమునందు, సంతిష్ఠతే=సమాప్తమై యుంటున్నది. (అయమ్=ఈ సోమయాగము, యత్=ఏ కారణము వలన,) విరాజమభి=విరాట్ఛందస్సు నభిలక్షించి, సంపద్యతే=సంపన్న మగుచున్నదో, తస్మాత్=ఆ కారణమువలన, జ్యోతిః=సోమ యాగ రూపము జ్యోతిస్స్వరూపముగా, ఉచ్యతే=చెప్పఁబడుచున్నది.

మనుష్యులలో ప్రజోత్పాదనము జ్యోతిస్సు. సంతానహీనులైన మనుష్యులు మ్లానముఖులై తమస్సదృశులుగా నుందురు. అట్టివారికి ప్రజోత్పత్తి (సంతానము) కలుగఁగానే వారు తేజస్వంతులై యొప్పుచుందురు. కనుక మనుష్యులలో ప్రజోత్పాదనము జ్యోతిస్సని చెప్పఁబడినది. దేవతలలో అగ్ని జ్యోతిస్సు. ఇతర దేవతలు గృహములందు దీపాపేక్ష యుందురు. అగ్నిదేవునకు ఈ విధముగ అన్యాపేక్ష లేదు. కనుక దేవతలలో అగ్ని జ్యోతిస్సుగా చెప్పఁబడెను. ఛందస్సులలో విరాట్ ఛందస్సు జ్యోతిస్సు. విరాట్టు దీప్తి వాచకమైన 'రాజృ' ధాతువుచే వ్యవహరింపఁబడుటచే విరాట్ఛందస్సు ఛందస్సులలో జ్యోతిస్సుగా నిరూపింపఁబడినది. ఈ మూఁడు విధములైన లోక ప్రసిద్ధ జ్యోతిష్ట్వము సోమయాగమునందు సంపాదించుటకు సాధ్య మగును.

"అగ్నిష్టోమేన వై ప్రజాపతిః ప్రజా అసృజత" ='ప్రజాపతి అగ్నిష్టోమ యాగముచేతనే ప్రజలను సృజించెను' అను శ్రుతివలన అగ్నిష్టోమ యాగమునకు ప్రజోత్పత్తి సాధనరూపత్వము సిద్ధించినది. ఇఁక సోమయాగమునకు అగ్నిరూపత్వము విరాట్ రూపత్వముకూడ ఇచటనే సంపన్నమగుచున్నవి. "దశాక్షరా విరాట్" అను శ్రుతివలన విరాట్ఛందస్సు దశాక్షర యని స్పష్ట మగుచున్నది. ఆ దశసంఖ్య అగ్నిసంబంధమైన యజ్ఞాయజ్ఞియ స్తోత్రమునందు సమాప్త మగుచున్నది. ఎట్లనఁగా:-

ప్రాతః సవనమునందు బహిష్పవమాన స్తోత్రమునకు త్రివృత్ స్తోమము కలదు. ఆ స్తోమమునందలి మూఁడు సూక్తములలో ఒక్కొక్క సూక్తమునందు మూఁడేసి ఋక్కులు కలవు. అందువలన తొమ్మిది స్తోత్రీయములు ఏర్పడుచున్నవి. ఆ ప్రాతఃసవనమునందే నాలుగు ఆజ్యస్తోత్రములందలి పంచదశ స్తోమము వినియోగింపఁబడఁగా అరువది స్తోత్రీయములు సిద్ధించుచున్నవి. ఈ విధముగ ప్రాతఃసవనమునందు ఏకోనసప్తతి (69) స్తోత్రీయములు నిష్పన్నము లగుచున్నవి. మాధ్యందిన సవనమునందు మాధ్యందిన పవమానాఖ్య స్తోత్రమునకు పంచదశ స్తోమము కలుగఁగా పదునైదు స్తోత్రీయము లేర్పడుచున్నవి. ఈ మాధ్యందిన సవనమునందే నాలుగు పృష్ఠస్తోత్రములందు సప్తదశ స్తోమముండుటచే అష్టషష్టి (68) స్తోత్రీయములు నిష్పన్నము లగుచున్నవి ఈ విధముగ మాధ్యందిన సవనమునందు త్ర్యశీతి (83) స్తోత్రీయములు సిద్ధించుచున్నవి. తృతీయ సవనమునందు ఆర్భవ పవమానాఖ్య స్తోత్రమునకు సప్తదశ స్తోమముండఁగా సప్తదశ స్తోత్రీయములు సిద్ధించుచున్నవి. ఆ సవనమునందే యజ్ఞాయజ్ఞీయ స్తోత్రమునకు ఏకవింశ స్తోమముండఁగా ఏకవింశతి (21) స్తోత్రీయము లేర్పడుచున్నవి. ఈ విధముగ తృతీయ సవనమునందు అష్టత్రింశత్ (38) స్తోత్రీయములు నిష్పన్నము లైనవి. మూఁడు సవనములలోను మొత్తము నవత్యధిక శత సంఖ్యాక (190) స్తోత్రీయము లేర్పడినవి. ఆ నూటతొంబది స్తోత్రీయములు దశసంఖ్యచే విభజింపఁబడిన యెడల ఏకోనవింశతి (19) విరాడ్రూప స్తోత్రీయములు సంపన్నము లగుచున్నవి. అనుష్ఠేయములైన స్తోత్రములలో అంతిమ స్తోత్రము యజ్ఞాయజ్ఞీయ స్తోత్రము. ఆ స్తోత్రమునందు అగ్ని ప్రతిపాదింపఁబడుటచే అది ఆగ్నేయ మైనది. "యజ్ఞాయజ్ఞా వో అగ్నయ" అని అగ్ని అచట ప్రతిపాదింపఁబడెను. ఈ విధముగ సోమయాగమునకు అగ్నిరూపత్వము విరాడ్రూపత్వము సిద్ధించినవి.

పైని చెప్పఁబడినవిధముగ ఈ సోమయాగము విరాడ్రూపము నభిలక్షించి సంపన్నమగుటచే విరాడ్రూపమగుటవలన, ప్రజోత్పత్తి హేతువగుటవలనను సోమయాగరూపము జ్యోతి యని చెప్పఁబడుచున్నది (ఇచట సోమయాగమునకు జ్యోతిష్ట్వము నిరూపింపఁబడినది.)

**2. అర్థము :** ద్వౌ స్తోమౌ=రెండు స్తోమములు, ప్రాతఃసవనమ్=ప్రాతఃసవనమును, వహతః=నిర్వహించుచున్నవి. ప్రాణః చ=ప్రాణమును, అపానః చ=అపానమును, యథా=ఏ విధముగ, వహతః=జీవనమును నిర్వహించుచున్నవో; ద్వౌ=రెండు స్తోత్రములు, మాధ్యందినం సవనమ్=మాధ్యందిన సవనమును, వహతః= నిర్వహించుచున్నవి. యథా=ఏ విధముగ, చక్షుః చ=చక్షురింద్రియమును, శ్రోత్రం చ=శ్రోత్రేంద్రియమును, వహతః=రూపదర్శన శబ్దశ్రవణ వ్యవహారమును నిర్వహించుచున్నవో; ద్వౌ=రెండు స్తోమములు, తృతీయ సవనమ్=తృతీయ సవనమును, వహతః=నిర్వహించుచున్నవి. యథా=ఏ విధముగ, వాక్ చ ప్రతిష్ఠా చ=వాగింద్రియమును, పాదేంద్రియమును, వహతః=అభివదన గమన వ్యవహారమును నిర్వహించుచున్నవో; ఏషః యజ్ఞః=ఈ యజ్ఞము, పురుష సంమితః వై=పురుషసదృశ మైనదే. అస్థూరిః=ఏ యంగముచేతను న్యూనమైనది కాదు.

**తాత్పర్యము :** (i) ప్రాతఃసవనమునందు త్రివృత్ స్తోమము బహిష్పవమానాఖ్య స్తోమమును నిష్పాదించుచున్నది. పంచదశ స్తోమము నాలుగు ఆజ్యస్తోత్రములను వహించుచున్నది. ఈ విధముగ త్రివృత్ పంచదశ స్తోమములు రెండు ప్రాతఃసవనమును నిర్వహించుచున్నవి. లోకమునందు ప్రాణాపానములు రెండు పురుషునియొక్క జీవనమును నిర్వహించుచుండుట ఇందుకు దృష్టాంతము. (ii) మాధ్యందిన సవనమునందు పంచదశ స్తోమము మాధ్యందిన పవమాన స్తోత్రమును, సప్తదశ స్తోమము నాలుగు పృష్ఠస్తోత్రములను వహించుచున్నవి. ఈ విధముగ పంచదశ సప్తదశ స్తోమములు రెండును మాధ్యందిన సవనమును నిర్వహించుచున్నవి. పురుషునియొక్క చక్షుశ్శ్రోత్రేంద్రియములు రెండును క్రమముగ రూపదర్శన శబ్దశ్రవణ వ్యవహారములను నిర్వహించుచుండుట ఇందుకు దృష్టాంతము. (iii) తృతీయ సవనమునందు సప్తదశ స్తోమము ఆర్భవపవమాన స్తోత్రమును, ఏకవింశతి స్తోమము యజ్ఞాయజ్ఞియ స్తోత్రమును వహించుచున్నవి. ఈ విధముగ సప్తదశ, ఏకవింశ స్తోమములు రెండు తృతీయ సవనమును నిర్వహించుచున్నవి. పురుషునియొక్క వాగింద్రియ, పాదేంద్రియములు రెండును క్రమముగ అభివదన, గమనవ్యవహారములను నిర్వహించుచుండుట ఇందుకు దృష్టాంతము. ఈ విధముగ స్తోమములచే నిష్పన్నమైన ఈ యజ్ఞము పురుషసదృశమై యున్నది. ఇది ఏ యొక యంగముచేతను న్యూనమైనది కాదు. ఈ యనువాకమున విధేయమైన జ్యోతిష్టోమ యాగమునకు సంబంధించిన నామధేయమునందలి జ్యోతిష్ట్వము అను అంశము ఒకటవ మంత్రమునందును, అవశిష్టమైన 'స్తోమ' అను నంశము ఈ మంత్రమునందును ప్రతిపాదింపఁబడినవి.

**3. అర్థము :** (యజమానః=యజమానుఁడు,) యమ్=దేనిని, కామయతే=కోరుచున్నాఁడో, తమ్=దానిని, ఏతేన=ఈ జ్యోతిష్టోమ యాగముచే, అభ్యశ్నుతే=అంతటను పొందుచున్నాఁడు. (లోకే=లోకమునందు, పురుషః=పురుషుఁడు,) అస్థూరిణా=సర్వావయవ సంపూర్ణమైన సాధనముచే, సర్వమ్=సర్వఫలమును, అభ్యశ్నుతే హి=అంతటను పొందుచున్నాఁడు కదా!

**తాత్పర్యము :** లోకమునందు సర్వావయవ సంపూర్ణమైన సాధనముచే పురుషుఁడు తాను కోరిన ఫలములను సమస్తమును పొందుచున్నవిధముగ జ్యోతిష్టోమ యాగకర్త కూడ సర్వకామముల నొసఁగుటకు శక్యమైనదియు స్తోమ సంపూర్ణమైనదియు నగు ఈ జ్యోతిష్టోమ యాగముచే తాను కోరిన సర్వఫలమును పొందును. కనుక ఈ జ్యోతిష్టోమ యాగమును చేయవలెనను విధి ఇచట తెలియఁబడుచున్నది. [పూర్వమంత్రములందు అగ్నిష్టోమ నామవ్యుత్పాదనముచే విధేయమైన జ్యోతిష్టోమ యాగ ప్రశంస చేయఁబడినది. ఇచట జ్యోతిష్టోమవిధి ద్యోతితమైనది.]

**4. అర్థము :** అగ్నిష్టోమేన వై=అగ్నిష్టోమ యాగముచేతనే, ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాః=ప్రజలను, అసృజత=సృజించెను. తాః=ఆ ప్రజలను, అగ్నిష్టోమేనైవ=అగ్నిష్టోమముచేతనే, పర్యగృహ్ణాత్=స్వాధీనులనుగా గ్రహించెను. పరిగృహీతానాం తాసామ్=స్వాధీనులుగా గ్రహింపఁబడిన యా ప్రజలలో, అశ్వతరః=(సంకీర్ణ పశుజాతివిశేషము) అశ్వతరము, అత్యప్రవత= (ప్రజాపతి పరిగ్రహము నుల్లంఘించి) అత్యంతదూరముగ పోయినది. తస్య అనుహాయ=ఆ అశ్వతరమునకు వెనుకనే పోయి, రేతః=రేతస్సును, ఆదత్త=తీసెను. తత్=ఆ రేతస్సును, గర్దభే=గాడిదయందు,

న్యమార్ట్=బాగుగా శోధించెను(ఉంచెను). తస్మాత్=ఆ కారణమువలన, గర్దభః=గాడిద, ద్విరేతః=రెండు రేతస్సులు కలది, ఆసీత్=అయెను. అథో=మఱియు, వడబాయామ్=ఆఁడు గుఱ్ఱమునందు, న్యమార్ట్ ఇతి=శోధించెనని, ఆహుః=కొందఱు చెప్పిరి. తస్మాత్=ఆ కారణమువలన, వడబా=ఆఁడు గుఱ్ఱము, ద్విరేతాః=రెండు రేతస్సులు కలది. అథో=మఱియు, ఓషధీషు=ఓషధులయందు, న్యమార్ట్ ఇతి=శోధించెనని, ఆహుః=కొందఱు చెప్పిరి. తస్మాత్=ఆకారణమువలన, ఓషధయః=ఓషధులు, అనభ్యక్తాః=ఘృతతైలాదులచే పూయఁబడనివై, రేభన్తి=స్నిగ్ధములుగా ప్రకాశించుచున్నవి. అథో=మఱియు, ప్రజాసు=మనుష్య జాతులందు, న్యమార్ట్ ఇతి=శోధించెనని, ఆహుః=కొందఱు చెప్పిరి. తస్మాత్=ఆ కారణమువలన, యమౌ=కవలలు, జాయేతే=పుట్టుచున్నారు. తస్మాత్=ఆ కారణమువలన, అశ్వతరః=అశ్వతరము, న ప్ర జాయతే=సంతానము నుత్పాదించుట కసమర్థ మైనది అత్తరేతాః హి=అపహృత రేతస్క కదా! తస్మాత్=ఆ కారణమువలన, బర్హిషి=యజ్ఞమునందు, అనవక్లప్తః=అయోగ్య మైనది. సర్వ వేదసే వా=సర్వస్వ దక్షిణాక యజ్ఞవిశేషమునందు కాని, సహస్రే వా=సహస్ర దక్షిణాక యజ్ఞవిశేషమునందు కాని, అవక్లప్తః=యోగ్యమైనది. అత్యప్రవత హి=అత్యంతము లంఘించి పోవుటకు సమర్థమైనది కదా!

తాత్పర్యము : ప్రజాపతి అగ్నిష్టోమ యాగము చేసి దానిచేతనే ప్రజలను సృష్టించెను. అగ్నిష్టోమముచేతనే ఆ ప్రజలను స్వాధీనులనుగా గ్రహించెను. స్వాధీనులుగా గ్రహించఁబడిన యా ప్రజలలో అశ్వతరము అను సంకర జాతీయ పశువిశేషము ప్రజాపతి పరిగ్రహము నుల్లంఘించి చ్రాల దూరము పోయెను. ప్రజాపతి దానివెనుకనే పోయి దానినుండి రేతస్సును గ్రహించి దానిని గాడిద శరీరమునందు శుద్ధము చేసి యుంచెను. అందువలన అది రెండు రేతస్సులు కలదాయెను. ఆ రేతస్సును ఆఁడు గుఱ్ఱమునందు శుద్ధము చేసియుంచెనని కొందఱు చెప్పిరి. ఆ కారణమువలననే వడబ ద్విరేతస్క అయినది. దానిని ఓషధులందు శుద్ధము చేసి యుంచెనని కొందఱు చెప్పిరి. అందువలన ఓషధులు ఘృత తైలాదులచే పూయఁబడనివైనను స్నిగ్ధములై ప్రకాశించుచున్నవి. మఱియు మనుష్యజాతులయందా రేతస్సును శుద్ధము చేసి యుంచెనని కొందఱు చెప్పిరి. ఆ కారణమువలననే ఒకప్పుడు ఒక గర్భమునందే శరీరద్వయము (కవలలు) పుట్టుచున్నది. అందువలన అశ్వతరము ప్రజాపత్యపహృత రేతస్క యగుటచే నపుంసకమువలె సంతానము నుత్పాదింపఁజేయుట కసమర్థమైనది. అందువలన యజ్ఞమునందు అయోగ్య మైనది. సర్వస్వ దక్షిణాక యజ్ఞవిశేషమునందు కాని, సహస్ర దక్షిణాక యజ్ఞ విశేషమునందు కాని అశ్వతరము యోగ్యమైనది. రేతోరహితమైనను అది అత్యంతము లంఘించి పోవుటకు సమర్థ మైనది కావున అతిలంఘిత ప్రాకృత దక్షిణాక యజ్ఞ విశేషమునందు అర్హమైనదని భావము. అశ్వతరః=గర్దభాశ్వములచే ఉత్పాదితమైన సంకీర్ణ జాతి పశువిశేషము. 'అనుహాయ'. అను పూర్వక "హన=హింసాగత్యోః" అను ధాతువునకు 'ల్యప్' ప్రత్యయము చేయఁగా 'అనుహాయ' అను పదము ఏర్పడినది. పూర్వమంత్రమున సర్వసోమయాగ ప్రకృతిభూతమైన జ్యోతిష్టోమమును విధించి, తదీయములైన సప్తసంస్థలలో ప్రథమ సంస్థారూపమైన అగ్నిష్టోమమును విధించుటకు ముందు శ్రుతి యిచట అగ్నిష్టోమ ప్రశంసను చేసినది.

5. అర్థము : యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ పూర్వోక్తవిధముగ, విద్వాన్=తెలిసికొనినవాఁడై, అగ్నిష్టోమేన యజతే=అగ్నిష్టోమ యాగము చేయునో, సః=అతఁడు, అజాతాః=పూర్వము అనుత్పన్నులైన, ప్రజాః=ప్రజలను, ప్రజనయతి=ప్రకర్షముగా పుట్టించును. ప్రజాతాః=ప్రకర్షముగా పుట్టిన ప్రజలను, పరిగృహ్ణాతి=స్వాధీనులనుగా చేసికొనును. ప్రజాపతిః వావ=ప్రజాపతియే, జ్యేష్ఠః=దేవతలలో జ్యేష్ఠుఁడు. తస్మాత్=ఆ కారణమువలన, జ్యేష్ఠయజ్ఞః ఇతి=అగ్నిష్టోమము జ్యేష్ఠయజ్ఞమని, ఆహుః=చెప్పిరి. సః=ఆ అగ్నిష్టోమము, ఏతేన=ఈ ప్రజాపతిచే, అగ్రే=ప్రథమమున, అయజత హి=యజింపఁబడినది కదా!

తాత్పర్యము : ఈ పూర్వోక్త విధముగ తెలిసికొని అగ్నిష్టోమ యాగముచేసిన యజ్వ పూర్వ ముత్పన్నములుకాని ప్రజల నుత్పాదించుటకు, ఉత్పన్న ప్రజలను స్వాధీనులనుగా చేసికొనుటకును సమర్థుఁడగును. సర్వదేవతలలో జ్యేష్ఠుఁడగుటచే ప్రజాపతి చేసిన అగ్నిష్టోమము జ్యేష్ఠయజ్ఞమని చెప్పుచున్నారు. ప్రథమమున యజింపఁబడుటచే ఈ అగ్నిష్టోమము

ఉక్థ్యాదుల కన్నింటికి మూలప్రకృతి భూతము. అగ్నివిషయమైన "యజ్ఞాయజ్ఞా వో అగ్నయః" అను మంత్రముచే సంపాద్యమానమైన ఏకవింశస్తోమముచే సమాప్తి చేయఁబడుటచే నిది 'అగ్నిష్టోమ' మని వ్యవహరించఁబడుచున్నది. ఇచట అగ్నిష్టోమము విధించఁబడినది.

6. అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, ప్రజాయేయ ఇతి=సృష్టించెదనని, అకామయత=సంకల్పించెను. సః=ఆ ప్రజాపతి, ముఖతః=తన ముఖమునుండి, త్రివృతమ్='త్రివృత్' స్తోమమును, నిరమిమీత=నిర్మించెను (సృష్టించెను). తమ్ అను=ఆ త్రివృతము ననుసరించి, అగ్నిః దేవతా=దేవతలలో అగ్ని, అసృజ్యత=సృజించఁబడెను. తమపి అను=ఆ యగ్ని ననుసరించియు, గాయత్రీ ఛన్దః=ఛందస్సులలో గాయత్రీ ఛందస్సు, అసృజ్యత. తమపి అను, రథంతరం సామ=సామములలో రథంతర సామము, అసృజ్యత. తమపి అను, మనుష్యాణామ్=మనుష్యులలో, బ్రాహ్మణః=బ్రాహ్మణుఁడు, అసృజ్యత. తమపి అను, పశూనామ్=పశువులలో, అజః=మేఁక, అసృజ్యత. తస్మాత్=ఆ కారణమువలన, తే=ఆ త్రివృదాదులు, ముఖ్యాః=ముఖ్యములు. తే=అవి, ముఖతః=ముఖమునుండి, అసృజ్యన్త హి=సృష్టించఁబడినవి కదా!

తాత్పర్యము : సర్వజ్ఞేచ్ఛ కలవాఁడై ప్రజాపతి తత్సాధనముగ అగ్నిష్టోమము ననుష్ఠించి తత్సామర్థ్యముచే సత్యసంకల్పుఁడగుచు తనముఖమునుండి త్రివృత్ స్తోమమును సృష్టించెను. పిమ్మట దేవతలలో అగ్నిదేవుని, అనంతరము ఛందస్సులలో గాయత్రీ ఛందస్సును వెనువెంటనే సామములలో రథంతర సామమును, అటుపిమ్మట మనుష్యులలో బ్రాహ్మణుని, పశువులలో మేఁకను సృష్టించెను. ఈ త్రివృదాదులు ముఖమునుండి సృజించఁబడినవి. కనుక, ముఖ్యములు. వక్ష్యమాణములకంటె శ్రేష్ఠములు. "అగ్నిష్టోమేన వై ప్రజాపతిః ప్రజా అసృజత"= 'ప్రజాపతి అగ్నిష్టోమముచేతనే ప్రజలను సృష్టించెను' అని అగ్నిష్టోమమునకు ప్రజోత్పాదన సాధనత్వము పూర్వము చెప్పఁబడినది. దానిని ముఖాది చతుష్టయముచే విస్తరింపఁజేయుటకు ముందుగా ముఖజన్యమైన సృష్టి యిచట చూపఁబడినది.

7. అర్థము : ఉరసః=వక్షఃస్థలమునుండి, బాహుభ్యామ్=బాహువులనుండి, పఞ్చదశం స్తోమమ్=స్తోమములలో పంచదశ స్తోమమును, నిరమిమీత=సృష్టించెను. తమ్ అను=ఆ పంచదశ స్తోమము ననుసరించి, ఇన్ద్రః దేవతా=దేవతలలో ఇంద్రుఁడు, అసృజ్యత=సృజించఁబడెను. తమ్ అను, త్రిష్టుప్ ఛన్దః=ఛందస్సులలో త్రిష్టుప్పు, అసృజ్యత. తమ్ అను,బృహత్ సామ=సామములలో బృహత్=బృహత్సామము,అసృజ్యత. తమ్ అను, మనుష్యాణామ్=మనుష్యులలో, రాజన్యః=క్షత్త్రియుఁడు, అసృజ్యత. తమ్ అను, పశూనామ్=పశువులలో, అవిః=గొఱ్ఱె, అసృజ్యత. తస్మాత్=ఆ కారణమువలన, తే=ఆ త్రిష్టుబాదులు, వీర్యావన్తః=వీర్య (సామర్థ్య) వంతములు. వీర్యాత్=వీర్యయుక్తమైన బాహు దేశమునుండి, అసృజ్యన్త హి=సృజించఁబడెను కదా!

తాత్పర్యము : ప్రజాపతి ముఖజన్య సృష్టికి పిమ్మట ద్వితీయ స్థానమైన ఉరస్సునుండి బాహువులనుండి పంచదశ స్తోమమును సృజించి, పిమ్మట వరుసగా ఛందస్సులలో త్రిష్టుప్పును, సామములలో బృహత్సామమును, మనుష్యులలో క్షత్త్రియుని, పశువులలో గొఱ్ఱెను సృష్టించెను. పంచదశ స్తోమాదులు వీర్యయుక్తములైన బాహువులనుండి సృజించఁబడుటచే వీర్యవంతము లైనవి. ఇచట బాహుజన్య సృష్టి చూపఁబడినది.

8. అర్థము : మధ్యతః=ఉదర ప్రదేశమునుండి, సప్తదశం=సప్తదశ స్తోమమును, నిరమిమీత=సృష్టించెను. తమ్ అను, విశ్వేదేవాః దేవతాః=దేవతలలో విశ్వేదేవ దేవతలు, అసృజ్యన్త. తమ్ అను, జగతీ ఛన్దః=ఛందస్సులలో జగతి, అసృజ్యత. తత్ అను, వైరూపం సామ=సామములలో వైరూప సామము, అసృజ్యత. తత్ అను, మనుష్యాణామ్=మనుష్యులలో, వైశ్యః=వైశ్యుఁడు, అసృజ్యత. తమ్ అను, పశూనామ్=పశువులలో, గావః=గోవులు, అసృజ్యన్త=సృజించఁబడినవి తస్మాత్=ఆ కారణమువలన, తే=ఆ సప్తదశాదులు, ఆద్యాః=భోగ్యములు. అన్నధానాత్=అన్నాధారమైన ఉదరము నుండి, అసృజ్యన్త హి=సృజించఁబడినవి కదా! తస్మాత్=ఆ కారణమువలన, అన్యేభ్యః=బ్రాహ్మణ రాజన్యులకంటె భూయాంసః=వైశ్యులు అధిక సంఖ్యాకులు. భూయిష్ఠాః దేవతాః అను=దేవతలలో అతి బహుల సంఖ్యాకులైన విశ్వేదేవ దేవతల ననుసరించి, అసృజ్యన్త హి=వైశ్యులు సృజింపఁబడిరి కదా!

తాత్పర్యము ప్రజాపతి తృతీయ స్థానమైన తన శరీర మధ్యము(ఉదరము)నుండి స్తోమములలో సప్తదశ స్తోమమును సృజించెను. దాని ననుసరించి దేవతలలో విశ్వేదేవ దేవతలను, వారి ననుసరించి ఛందస్సులలో జగతీ ఛ్ఛందస్సును, దాని ననుసరించి సామములలో వైరూప సామమును, దాని ననుసరించి మనుష్యులలో వైశ్యులను, వారి ననుసరించి పశువులలో గోవులను సృష్టించెను. అవి అన్నాధారమైన ఉదరమునుండి సృజించఁబడుటచే భోగ్యములైనవి. వైశ్యులు వాణిజ్యముచే ధనసంపాదకు లగుటచే భోగ్యులు. గోవులు క్షీరాది సంపాదనముచే భోగ్యములు. దేవతలలో అతి బహుల సంఖ్యాకులగు విశ్వేదేవ దేవతల ననుసరించి సృజించఁబడుటచే వైశ్యులు బహుల సంఖ్యాకులు. ఇచట తృతీయ స్థానమునుండి ఉత్పత్తి చూపఁబడినది.

9. అర్థము ప్రజాపతిః=ప్రజాపతి, పత్తః=పాదములనుండి, ఏకవింశమ్=ఏకవింశ స్తోమమును, నిరమిమీత=నిర్మించెను. తమ్ అను, అనుష్టుప్ ఛన్దః=ఛందస్సులలో అనుష్టుప్ ఛందస్సు, అసృజ్యత=సృజించఁబడెను. తమ్ అను, వైరాజం సామ=సామము లలో వైరాజ సామము, తత్ అను, మనుష్యాణామ్, శూద్రః=శూద్రుఁడు, తమ్ అను, పశూనామ్, అశ్వః=గుఱ్ఱము, అసృజ్యన్త=సృజించఁబడెను. తస్మాత్=ఆ కారణమువలన, అశ్వఃచ= గుఱ్ఱమును, శూద్రః చ=శూద్రుఁడును, తౌ=ఆ ఉభయులు, భూతసంక్రామిణౌ=పూర్వోత్పన్నులైన బ్రాహ్మణా=దులలో తదధీనులుగా స్థానము కలవారు. దేవతాః అను=దేవతల ననుసరించి, హి=ఏ కారణమువలన, న అసృజ్యత= సృజించఁబడలేదో, తస్మాత్=ఆ కారణమువ లన, శూద్రః=శూద్రుఁడు, యజ్ఞే=యజ్ఞమునందు, అనవక్లప్తః=ప్రవర్తించుటకు అయోగ్యుఁడు. హి=ఏ కారణమువలన, పత్తః=పాదములనుండి, అసృజ్యేతామ్=అశ్వ శూద్రులు సృజించఁబడిరో, తస్మాత్=ఆ కారణమువలన, పాదౌ ఉప జీవతః=పాదముల నాధారముగాఁజేసికొని జీవించుచున్నారు.

తాత్పర్యము ప్రజాపతి చతుర్థ స్థానమైన తన పాదములనుండి ఏకవింశ స్తోమమును నిర్మించెను. ఆ ఏకవింశ స్తోమము ననుసరించి వరుసగా ఛందస్సులలో అనుష్టుప్ ఛందస్సును, సామములలో వైరాజ సామమును, మనుష్యులలో శూద్రుని, పశువులలో గుఱ్ఱమును సృజించెను. అశ్వ శూద్రులు పూర్వము ఉత్పన్నులయిన బ్రాహ్మణాదుల కధీనులుగా స్థానము కలవారైరి. శూద్రులు బ్రాహ్మణాది వర్ణత్రయమువారికి పరిచర్య చేయుటచే బ్రాహ్మణాదుల కధీనులనియు అశ్వములు వహనముచే (వారిని మోయుటచే) వారి కధీనములనియు నర్థము. పూర్వోక్తములైన ముఖాదిస్థానములనుండివలె పాదస్థానమునుండి ఏ దేవతయు సృజించఁబడలేదు. శూద్రుఁడు దేవత ననుసరించి సృజించఁబడలేదు కనుక, యజ్ఞమునందు ప్రవర్తించుటకు యోగ్యుఁడు కాఁడు. అశ్వశూద్రులు పాదములనుండి సృజించఁబడుటవలన పాదముల నాధారముగాఁ జేసికొని జీవించుచున్నారు. అనఁగా శూద్రుఁడు బ్రాహ్మణాదుల ఆజ్ఞచే పాదములతో ఆ యా ప్రదేశములకు గమనాగమనములను చేయుచు జీవించుచుండును. అశ్వము బ్రాహ్మణాదులను వహించి ఆ యా ప్రదేశములకు పాదములతో పోవుచు ఖాద్యమును పొందుచున్నదని అర్థము. ఇచట చతుర్థ స్థానమునుండి ఉత్పత్తి ప్రదర్శింపఁబడినది.

10. అర్థము ప్రాణాః=ప్రాణాపాన వ్యానములు, త్రివృత్ వై= త్రివృత్ స్తోమ స్వరూపములే. అర్ధమాసాః=అర్ధమాస గత రాత్రులు, పఞ్చదశః= పంచదశ స్తోమ స్వరూపములు. ప్రజాపతిః=ప్రజాపతి స్వరూపములైన "ఆశ్రావయ" ఇత్యాది మంత్రాక్షరములు, సప్తదశః=సప్తదశ స్తోమ స్వరూపములు. "త్రయ ఇమే లోకాః అసావాదిత్యః" ="త్రయ ఇమే లోకా అసావాదిత్యః" అను బ్రాహ్మణాంతరముచే ప్రత్యభిజ్ఞాతములైన పండ్రెండు మాసములు, అయిదు ఋతువులు ఈ భూరాది లోకములు మూఁడు, ప్రత్యక్షముగా కనఁబడుచున్న ఈ సూర్యుఁడు, ఏకవింశః=ఏకవింశ స్తోమ స్వరూపములు. ఏతస్మిన్ వై=ఈ ఏకవింశ స్తోమమునందే, ఏతే=ఈ త్రివృదాదులు, శ్రితాః=ఆ శ్రితములై యున్నవి. ఏతస్మిన్=ఈ ఏకవింశ స్తోమమునందు, ప్రతిష్ఠితాః=సమాప్తములైనవి. యః=ఏ యజమానుఁడు, ఏవమ్=ఈ విధముగ, వేద=తెలిసికొనెనో, ఏతస్మిన్నేవ=ఇతనియందే, సః=అతఁడు, ఏతస్మిన్నేవ= ఈ ఏకవింశ స్తోమమునందే, శ్రయతే=ఆశ్రయించఁబడును. ఏతస్మిన్=ఈ ఏకవింశ స్తోమమునందు, ప్రతి తిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగును.

్రము : ఊర్ధ్వా ధోమధ్యవర్తులగు ప్రాణాపానవ్యానములు త్రిసంఖ్యాకములు. బహిష్పవమాన స్తోత్రమునందలి సూక్తములు త్రిసంఖ్యాకములు. కావున త్రిత్వ సంఖ్యాసామ్యముచే ప్రాణాపానవ్యానములు త్రివృత్ స్తోమ స్వరూపములు. అర్ధమాస గత రాత్రులు పంచదశ యగుటచే సంఖ్యాసామ్యముచే పంచదశస్తోమ స్వరూపములు. ప్రజాపతి రూపములుగా వర్ణించఁబడిన "ఆశ్రావయ" "అస్తు శ్రౌషట్" ఇత్యాది మంత్రగతములైన అక్షరములు సప్తదశ యగుటచే సంఖ్యాసామ్యము వలన సప్తదశ స్తోమ స్వరూపములు. "ద్వాదశ మాసాః పఞ్చర్తవ స్త్రయ ఇమే లోకా అసావాదిత్యః" అను బ్రాహ్మణోక్తి ననుసరించి పండ్రెండు మాసములు, అయిదు ఋతువులు ఈ పృథివ్యాది లోకములు మూఁడు, ఈ యాదిత్యుఁడు మొత్తము ఈ పదునేడుగురు ఏకవింశ సంఖ్యాసామ్యముచే ఏకవింశ స్తోమ స్వరూపులు. ఈ యేకవింశ స్తోమమునందే ఈ త్రివృత్ స్తోమాదులు ఆశ్రయించఁబడియున్నవి. ఏకవింశతి స్తోమము అధిక సంఖ్యాకము. త్రివృత్ పంచదశ సప్తదశ స్తోమములు అల్పసంఖ్యాకములు. కనుక అధిక సంఖ్యలో అల్పసంఖ్య అంతర్భూతమని భావము. ఈ యేకవింశ స్తోమమునందే త్రివృదాది స్తోమములు ప్రతిష్ఠితములై యున్నవి. అగ్నిష్టోమమునందు ఏకవింశ స్తోమ వినియోగానంతరము మఱియొక అధిక స్తోమము ఏదియు వినియోగించఁబడుట లేదు కనుక ఈ యేకవింశతి స్తోమమునందే మిగిలిన స్తోమము లన్నియు సమాప్తము లైనవని యర్థము. ఈ విధముగ ఈ యేకవింశ స్తోమముయొక్క మహిమను తెలిసికొనిన యజ్వ దీనియందు ఆశ్రితుఁడు, ప్రతిష్ఠితుఁడు నగును. అగ్నిష్టోమము ననుష్ఠించుటకు ఫలమును పొందుటకును యోగ్యుఁ డగును. ఈ విధముగ సృష్టిసాధనమైన అగ్నిష్టోమమును ప్రశంసించుటకు సృష్టిని విస్తృతముగ నిరూపించి ఆ యగ్నిష్టోమమునందు ప్రకృతోపయుక్తములైన స్తోమములను శ్రుతి యిచట ప్రశంసించినది.

ప్రథమానువాకము సమాప్తము

## అథ సప్తమకాణ్డే ప్రథమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః

మూలము : [1]ప్రాతః సవనే వై గాయత్రేణ ఛన్దసా త్రివృతే స్తోమాయ జ్యోతి ర్దధదేతి త్రివృతా బ్రహ్మవర్చసేన పఞ్చదశాయ జ్యోతి ర్దధదేతి పఞ్చదశేనౌజసా వీర్యేణ సప్తదశాయ జ్యోతి ర్దధదేతి సప్తదశేన ప్రాజాపత్యేన ప్రజననేనైకవిꣳశాయ జ్యోతి ర్దధదేతి స్తోమ ఏవ తత్స్తోమాయ జ్యోతి ర్దధదేత్యథో స్తోమ ఏవ స్తోమమభి ప్ర ణయతి [2]యావన్తో వై స్తోమా స్తావన్తః కామా స్తావన్తో లోకా స్తావన్తి జ్యోతీꣳ [3]ష్యేతావత ఏవ స్తోమానేతావతః కామానేతావతో లోకానేతావన్తి జ్యోతీꣳష్యవ రున్ధే(౧)॥

(తావన్తో లోకా స్త్రయోదశ చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమ ప్రపాఠకే ద్వితీయోఽనువాకః॥౨॥

## వేదార్థదీపిక

అవతారిక : ప్రథమానువాకమునందు సోమయాగములలో మొదటిదైన జ్యోతిష్టోమము, తదీయ సప్తసంస్థంలో ఆద్య సంస్థారూపమైన అగ్నిష్టోమము అభిహితములైనవి. ఆ యగ్నిష్టోమమునందు ప్రయోగించఁబడు స్తోమములకు ముఖ్యత్వమును నిరూపించుటకు ముందు ప్రథమమున ఈ ద్వితీయానువాకమునందు ఆ స్తోమముల సంభూయకారిత్వము నిరూపించఁబడుచున్నది.

1. అర్థము : (ప్రజాపతిః=ప్రజాపతి,)ప్రాతఃసవనే వై=అగ్నిష్టోమముయొక్క ప్రాతస్సవనమునందే, గాయత్రేణ ఛన్దసా="ఉపాస్మై గాయతా" అను మంత్రమునందలి గాయత్రీ ఛందస్సుతో కూడినవాఁడై, త్రివృతే స్తోమాయ=త్రివృత్ స్తోమ సిద్ధికై, జ్యోతిః= తద్విషయమై ప్రసరింపఁజేయఁబడిన మనోవృత్తిని, దధత్=ధరించుచు, ఏతి=ప్రవర్తించుచుండెను. బ్రహ్మవర్చసేన=బ్రహ్మవర్చస రూపమైన త్రివృత్ స్తోమముచే, (తుష్టోఽపి=తుష్టుఁడైనను, అపరితుష్టః=సంపూర్ణముగ తృప్తి నొందనివాఁడై,) పఞ్చదశాయ=పంచదశ స్తోమ సిద్ధికై, జ్యోతిః=మనోవృత్తిని, దధత్=ధరించుచు, ఏతి=ప్రవర్తించుచుండెను. పఞ్చదశేన ఓజసా వీర్యేణ=ఓజోవీర్యముల రూపమైన పంచదశ స్తోమముతో కూడినవాఁడై, (పునః=మరల,)సప్తదశాయ=సప్తదశ స్తోమముకొఱకు, జ్యోతిః=మనోవృత్తిని, దధత్=ధరించుచు, ఏతి=ప్రవర్తించుచుండెను. సప్తదశేన ప్రాజాపత్యేన ప్రజననేన=ప్రజాపతి సంబంధియు, ప్రజోత్పత్తి హేతువునగు సప్తదశ స్తోమముతో, (యుక్తః అపి=కూడినవాఁడైనను, పునః=మరల) ఏకవింశాయ=ఏకవింశ స్తోమానుష్ఠానముకొరకై, జ్యోతిః=మనోవృత్తిని,

దధత్=ధరించుచు, ఏతి=ప్రవర్తించుచుండెను. (ఏవమ్=ఈ విధముగ,) స్తోమః ఏవ=స్తోమరూపుఁడే యగుచు, స్తోమాయ=ఇంకొక స్తోమముయొక్క అనుష్ఠానముకొఱకు, తత్ జ్యోతిః=ఆ మనోవృత్తిని, దధత్=ధరించుచు, ఏతి=ప్రవర్తించుచుండెను. అథో=మఱియు, స్తోమః ఏవ=స్తోమరూపుఁడే యగుచు, స్తోమమ్ అభి ప్రణయతి=ఉత్తర స్తోమము నభిముఖముగా పొందించుచుండెను.

తాత్పర్యము : ప్రజాపతి ప్రథమమున అగ్నిష్టోమము ననుష్ఠించుచు, ప్రాతఃసవన కాలమందు "ఉపాస్మై గాయతా" అను మంత్రమునందలి గాయత్రీ ఛందస్సుతో కూడినవాఁడై దానిచే పరితోషమును పొంది, త్రివృత్ స్తోమము సిద్ధించుటకై తద్విషయమున మనస్సును ధారణ చేసెను. 'అనఁగా త్రివృత్ స్తోమము ఈ విధముగ ప్రయోగించవలసినది' అని ఆలోచించుచునే యుండెను. ఆ త్రివృత్ స్తోమము బ్రహ్మవర్చస ప్రదము కావున, బ్రహ్మవర్చస రూపమైన యా త్రివృత్ స్తోమానుష్ఠానముచే తుష్టుఁడైనను, ఆ మాత్రముచే తృప్తి నొందక పంచదశ స్తోమానుష్ఠానమునకై మనస్సును ధారణ చేసెను. ఆ పంచదశ స్తోమము శరీర బలమునకు ఇంద్రియ సామర్థ్యమునకు హేతు వగుటచే తద్రూపమైన పంచదశ స్తోమమును ప్రయోగించియు ఇంకను సప్తదశ స్తోమానుష్ఠానమునకై మనస్సును కేంద్రీకరించెను.

"ఆశ్రావయ," "అస్తు శ్రౌషట్," "యజ," "యే యజామహే," "వౌషట్," అను మంత్రములందలి అక్షరములు సప్తదశ యగుటచే సప్తదశ స్తోమము సప్తదశ సంఖ్యాసామ్యముచే సప్తదశాక్షరాత్మక ప్రజాపతి సంబంధియు, ప్రజోత్పత్తి హేతువు కూడ నగుచున్నది. ఆ సప్తదశ స్తోమమును ప్రయోగించియు మఱల ఏకవింశ స్తోమానుష్ఠానమునకై మనస్సును ధారణ చేసెను. ఈవిధముగ ప్రజాపతి స్తోమరూపుఁడే యగుచు ఉత్తర స్తోమము ననుష్ఠించుటకై మనస్సును ప్రవర్తింపఁజేసెను. మఱియు ఆ విధముగ ప్రవర్తించుచు ఉత్తర స్తోమము నభిముఖముగ ప్రయోగింపఁజేసెను. ప్రజాపతి అగ్నిష్టోమీయ ప్రాతఃసవనమునందు స్తోమముల నన్నింటిని ప్రయోగించెనని ఇచట చెప్పఁబడినది. అనఁగా స్తోమముల సంభూయకారిత్వము ఇచట చూపఁబడినది.

2. అర్థము : స్తోమాః=స్తోమములు, యావన్తః వై=యావత్సంఖ్యాకములో, కామాః=ఆ స్తోమములచే లభించునట్టి కామ్య ఫలములు, తావన్తః=తావత్సంఖ్యాకములు. లోకాః=తత్ఫలభోగాధారభూత దేహములు, తావన్తః=తావత్సంఖ్యాకములు. జ్యోతీంషి=ఆ దేహములందు తత్ఫలానుభవములు, తావన్తి=తావత్సంఖ్యాకములు.

తాత్పర్యము : స్తోమములు ఎన్నియో, ఆ స్తోమములచే నిష్పాద్యములైన కామ్యఫలములు అన్నియే. తత్సంభోగమునకు ఆధారములైన దేహములు అన్నియే. ఆ దేహములందు తత్ఫలానుభవములు కూడ అన్నియే. ఇచట స్తోమః ప్రశంస చేయఁబడినది. త్రివృదాది స్తోమములు బ్రహ్మవర్చసాది ఫలప్రదములని ఒకటవ మంత్రమున చెప్పఁబడినది.

3. అర్థము : (యః అగ్నిష్టోమేన యజతే=ఏ పురుషుఁడు అగ్నిష్టోమ యాగము చేయునో, సః=అతఁడు,) ఏతావతః స్తోమాన్=ఈ పూర్వోక్తములైన స్తోమములను, ఏతావతః కామాన్=ఇంతమాత్రపు కామ్యఫలములను, ఏతావతః లోకాన్=ఈ మాత్రపు ఫలభోగాధార భూత దేహములను, ఏతావన్తి జ్యోతీంషి=ఆ దేహములందు ఈ మాత్రపు ఫలానుభవములను, అవరున్ధే ఏవ=తప్పక పొందును.

తాత్పర్యము : అగ్నిష్టోమ యాగము నాచరించిన పురుషుఁడు పూర్వోక్తములైన స్తోమములను, అన్ని కామ్యఫలములను, అన్ని ఫల భోగాధార భూత దేహములను, ఆ దేహములందు అన్ని ఫలానుభవములను, తప్పక పొందును. ఇచట అగ్నిష్టోమ యాగకర్తకు లభించు ఫలము ప్రశంసించఁబడినది.

## ద్వితీయానువాకము సమాప్తము.

# అథ సప్తమకాణ్డే ప్రథమ ప్రపాఠకే తృతీయోఽనువాకః

మూలము : [1]బ్రహ్మవాదినో వదన్తి స త్వై యజేత యోఽగ్నిష్టోమేన యజమానోఽథ సర్వస్తోమేన యజేతేతి [2]యస్య త్రివృత మన్తర్యన్తి ప్రాణాగ్ం స్తస్యాన్తర్యన్తి ప్రాణేషు మేఽప్యసదితి ఖలు వై యజ్ఞేన యజమానో యజతే [3]యస్య పఞ్చదశ మన్తర్యన్తి వీర్యం తస్యాన్తర్యన్తి వీర్యే మేఽప్యసదితి ఖలు వై యజ్ఞేన యజమానో యజతే [4]యస్య సప్తదశ మన్తర్యన్తి (౧)ప్రజాం తస్యాన్తర్యన్తి ప్రజాయాం మేఽప్యసదితి ఖలు వై యజ్ఞేన యజమానో యజతే [5]యస్యైకవిగ్ంశ మన్తర్యన్తి ప్రతిష్ఠాం తస్యాన్తర్యన్తి ప్రతిష్ఠాయాం మేఽప్యసదితి ఖలు వై యజ్ఞేన యజమానో యజతే [6]యస్య త్రిణవ మన్తర్యన్త్యృతూగ్ంశ్చ తస్య నక్షత్రియాం చ విరాజ మన్తర్యన్త్యృతుషు మేఽప్యసన్నక్షత్రియాయాం చ విరాజీతి (౨)ఖలు వై యజ్ఞేన యజమానో యజతే [7]యస్య త్రయస్త్రిగ్ంశ మన్తర్యన్తి దేవతా స్తస్యాన్తర్యన్తి దేవతాసు మేఽప్యసదితి ఖలు వై యజ్ఞేన యజమానో యజతే [8]యో వై స్తోమానామవమం పరమతాం గచ్ఛన్తం వేద పరమతామేవ గచ్ఛతి త్రివృద్వై స్తోమానా మవమ స్త్రివృత్పరమో య ఏవం వేద పరమతా మేవ గచ్ఛతి(3)॥

(సప్తదశ మన్తర్యన్తి విరాజీతి చతుశ్చత్వారిగ్ంశచ్చ।)

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమ ప్రపాఠకే తృతీయోఽనువాకః॥ (3)।

# వేదార్థదీపిక

**అవతారిక :** ప్రథమానువాక విహితమైన జ్యోతిష్టోమమునందు పురుషుని ఆసక్తునిగాఁ జేయుటకై ద్వితీయానువాకమునందు స్తోమప్రశంస చేయఁబడినది. అగ్నిష్టోమమునకు ప్రాథమ్యము "తస్మాదాహు ర్జ్యేష్ఠయజ్ఞః" (కా.7, ప్ర. 1, అ.1) అను వాక్యముచే చెప్పఁబడినది. ఆ యగ్నిష్టోమ ప్రాథమ్యమువలె అతిరాత్ర యాగమునకు కూడ ప్రాథమ్యము వైకల్పికముగఁగలదు. ఈ విషయమునే సూత్రకారుఁడు "అగ్నిష్టోమః ప్రథమయజ్ఞోఽతిరాత్ర మేకే పూర్వం సమామనన్తి" ="అగ్నిష్టోమము ప్రథమ యజ్ఞము, కొందఱు అతిరాత్రమును ప్రథమమునుగా వ్యవహరించుచున్నారు" అని ప్రవచించెను. ఆ యతిరాత్రవిధి ఈ తృతీయానువాకమునందు ఉన్నయనము చేయఁబడుచున్నది.

**1. అర్థము :** యః=ఏ పురుషుఁడు, అగ్నిష్టోమేన యజేత=అగ్నిష్టోమ యాగము చేయునో, అథ=పిమ్మట, సః ఏవ=అతఁడే, సర్వస్తోమేన యజేత చేత్ =సర్వస్తోమాత్మకమైన అతిరాత్ర యాగము చేయునో, సః త్వై=అతఁడే, యజేత=ముఖ్యముగా యాగము చేసినవాఁడగును; ఇతి=అని, బ్రహ్మవాదినః=వేదవేత్తలు, వదన్తి=చెప్పుచున్నారు.

**తాత్పర్యము :** ఏ పురుషుఁడు అగ్నిష్టోమము ననుష్ఠించి మఱల సర్వస్తోమాత్మకమైన అతిరాత్ర యాగమును చేయునో అతఁడే ముఖ్యయష్ట యని బ్రహ్మవిదులు చెప్పుచున్నారు. అగ్నిష్టోమమునందు త్రివృదాది స్తోమములు నాలుగు మాత్రమే ప్రయోగింపఁబడును. అతిరాత్ర యాగమునందైతే త్రిణవ త్రయస్త్రింశత్ స్తోమములు కూడ ప్రయోగింపఁబడును. కనుక అతిరాత్రము సర్వస్తోమ మైనది.

**2. అర్థము :** యస్య=ఏ యజమానుని యొక్క (యాగమునందు), త్రివృతమ్=త్రివృత్ స్తోమమును, అన్తర్యన్తి=అంతరితము (లుప్తము) చేయుదురో, తస్య=ఆ యజమానునియొక్క, ప్రాణాన్=ప్రాణములను, అన్తర్యన్తి=అంతరితములుగా (లుప్తములుగా) చేయుచున్నవా రగుదురు. యజమానః=యజమానుఁడు, "మే=నాకు, ప్రాణేష్వపి=ప్రాణములందుఁగూడ, అపదితి=భాగిత్వము ఉండుఁ గాక యని, యజ్ఞేన యజతే ఖలు వై=యజ్ఞము చేయుచున్నాఁడు కదా!

**తాత్పర్యము :** త్రివృత్ స్తోమము ప్రజాపతి ముఖమునుండి ఉత్పన్నమైనది. ప్రాణము ఊర్ధ్వభాగమున సంచరించును. కనుక త్రివృత్ స్తోమము ప్రాణరూపము. యజమానుని యాగమునందలి ఋత్విజులు త్రివృత్ స్తోమమును ప్రయోగింపక అంతరితము చేయుచో వారు ఆ యజమానుని ప్రాణముల నంతరితములుగా (లుప్తములుగా) చేసినవా రగుదురు. యజమానుఁడు తనకు ప్రాణము లుండవలెనని అభిలషించియే యాగము చేయును కదా! కావున త్రివృత్ స్తోమము అవశ్యం భావి. ఇచట అన్వయ వ్యతిరేకములచే ప్రథమస్తోమము ప్రశంసింపఁబడినది.

**3. అర్థము :** యస్య=ఏ యజమానుని యొక్క యాగమునందు, పఞ్చదశస్తోమమ్=పంచదశ స్తోమమును, అన్తర్యన్తి=అంతరితము చేయుదురో, తస్య=అతనియొక్క, వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యమును, అన్తర్యన్తి=అంతరితము చేసిన వారగుదురు. యజమానః=యజమానుఁడు, "మే=నాకు, వీర్యే=ఇంద్రియ సామర్థ్యమునందు, అసత్ ఇతి=భాగిత్వము ఉండుఁగాక అని, (అభిలషించి,) యజ్ఞేన యజతే ఖలు వై=యజ్ఞము చేయుచున్నాఁడు కదా!

**తాత్పర్యము :** ద్వితీయమైన పంచదశ స్తోమము ఇంద్రియ సామర్థ్యప్రదమని పూర్వము చెప్పఁబడినది. యజమాన యాగమునందు ఋత్విజులు పంచదశ స్తోమమును అనుష్ఠింపనిచో, వారు ఆ యజమానుని ఇంద్రియ సామర్థ్యమును లోపింపఁజేసిన వారగుదురు. తనకు ఇంద్రియ సామర్థ్యముండవలెనని అభిలషించి యజమానుఁడు యాగమును చేయును కదా! కావున యాగమునందు పంచదశ (ద్వితీయ) స్తోమము అవశ్యంభావి. ఇచట పంచదశ స్తోమము ప్రశంసింపఁబడినది.

**4. అర్థము :** యస్య=ఏ యజమానుని యాగమునందు, సప్తదశమ్=సప్తదశ (తృతీయ) స్తోమమును, అన్తర్యన్తి=లోపింపఁజేయుదురో, తస్య=ఆ యజమానునియొక్క, ప్రజామ్=సంతానమును, అన్తర్యన్తి=లోపింపఁజేసినవారగుదురు. యజమానః, మే ప్రజాయామ్=నా సంతానమునందు, అసత్ ఇతి, యజ్ఞేన యజతే ఖలు వై. (అర్థము పూర్వోక్తమే)

**తాత్పర్యము :** సప్తదశ (తృతీయ) స్తోమము ప్రజోత్పత్తి హేతువుగా పూర్వము చెప్పఁబడినది. యజమానుఁడు తనకు సంతానముండవలెనని అభిలషించియే యాగము చేయును కదా! అట్టి యజమానుని యాగమునందు ఋత్విజులు సప్తదశ స్తోమమును ప్రయోగించనిచో వారు ఆ యజమానునకు సంతానమును లోపింపఁజేసినవా రగుదురు. కనుక సప్తదశ స్తోమము అవశ్యంభావి. ఇచట తృతీయ స్తోమము (సప్తదశ స్తోమము) ప్రశంసింపఁబడినది.

5. **అర్థము :** యస్య, ఏకవింశం, అన్తర్యన్తి, తస్య, ప్రతిష్ఠామ్, అన్తర్యన్తి. యజమానః, 'మే ప్రతిష్ఠాయామ్, అసత్ ఇతి, యజ్ఞేన యజతే ఖలు వై.' అర్థము పూర్వోక్తమే.

**తాత్పర్యము :** ఏకవింశ స్తోమము ప్రతిష్ఠాహేతువుగా ప్రథమానువాకాంతమున వర్ణింపఁబడినది. యజమానుని యజ్ఞమునందు ఋత్విజులు ఏకవింశ (చతుర్థ) స్తోమమును అంతరితము చేయుచో వారు ఆ యజమానుని ప్రతిష్ఠను లోపింపఁజేసినవా రగుదురు. యజమానుఁడు "తనకు ప్రతిష్ఠ యుండవలె"నని యభిలషించి యాగము చేయును కదా! కావున ఏకవింశ (చతుర్థ) స్తోమము అవశ్యంభావి. ఇచట ఏకవింశ స్తోమము ప్రశంసింపఁబడినది.

6. **అర్థము :** యస్య=ఏ యజమానునియొక్క యాగమునందు, త్రిణవమ్=త్రిణవ(పంచమ)స్తోమమును, అన్తర్యన్తి=అంతరితము చేయుదురో, తస్య=ఆ యజమానునకు, ఋతూన్ చ=ఋతువులను, నక్షత్రియామ్=నక్షత్రసంబంధినియైన, విరాజం చ=విరాజమును (విరాట్ఛబ్దోపలక్షితమైన ఫలసమూహమును), అన్తర్యన్తి=లోపింపఁజేసినవా రగుదురు యజమానః=యజమానుఁడు, "మే=నాకు, ఋతుషు=ఋతువులందు, నక్షత్రియాయామ్=నక్షత్ర సంబంధినియైన, విరాజి=విరాట్ఛబ్దోపలక్షిత ఫలసమూహమునందు, అసత్ ఇతి=భాగిత్వము ఉండుఁగాక" యని, యజ్ఞేన యజతే ఖలు వై=యజ్ఞము చేయుచున్నాఁడు కదా!

**తాత్పర్యము :** త్రిణవము పంచమ స్తోమము ఈ త్రిణవ స్తోమము ఋతువుగా శాఖాంతరమునందు స్తుతింపఁబడినది. ఈ త్రిణవమునందు సప్తవింశతి (27) స్తోత్రీయములు, సప్తవింశతి సంఖ్యాకములైన కృత్తికాది నక్షత్రములు కలవు. వివిధ రాజ్యవాచియైన విరాట్ఛబ్దము కూడ నక్షత్రేష్టులందు శ్రూయమాణమైన ఫలసమూహమును లక్షణచే తెలియఁజేయుచున్నది. యజమానుని యాగమునందు ఋత్విజులు త్రిణవ స్తోమము నంతరితము చేయుచో, వారు ఆ యజమానునకు ఋతువులను (ఋతుఫలములను), నక్షత్రేష్టులందు ఫలసమూహము నుపలక్షింపఁజేసిన విరాజమును లోపింపఁజేసినవా రగుదురు. యజమానుఁడు 'తనకు ఋతువులందు (ఋతు ఫలములందు), నక్షత్రేష్టుల ఫలసమూహము నుపలక్షింపఁజేయు విరాజమునందును, భాగిత్వము ఉండుఁగాక' అని యభిలషించి యాగము చేయును కదా! కావున యాగమునందు త్రిణవస్తోమము అవశ్యంభావి. ఇచట త్రిణవస్తోమము ప్రశంసింపఁబడినది.

7 **అర్థము:** యస్య=ఏ యజమానుని యాగమునందు, త్రయస్త్రింశమ్=త్రయస్త్రింశ (షష్ఠ) స్తోమమును, అన్తర్యన్తి=లోపింపఁజేయుదురో, తస్య=ఆ యజమానునకు, దేవతాః=దేవతలను (దేవతానుగ్రహమును), అన్తర్యన్తి=అంతరింపఁజేసినవా రగుదురు. యజమానః=యజమానుఁడు, "మే=నాకు, దేవతాసు=దేవతలందు, అసత్ ఇతి=ఫలము ఉండుఁగాక" యని, యజ్ఞేన యజతే ఖలు వై=యాగము చేయుచున్నాఁడు కదా!

**తాత్పర్యము:** ఒక్కొక్క లోకమునందు పదునొకండుగురు దేవతల విధమున మూఁడు లోకములందును ముప్పది ముగ్గురు దేవతలున్నారని పూర్వము "యే దేవా దివ్యేకదశ స్థ" అను మంత్రమునందు చెప్పఁబడినది. యజమానుని యాగమునందు ఋత్విజులు త్రయస్త్రింశ స్తోమమును లోపింపఁజేసినచో, ఆ యజమానునకు దేవతల నంతరింపఁజేసినవా రగుదురు. దేవతలు ముప్పదిముగ్గురు. త్రయస్త్రింశ స్తోమమునందు ముప్పదిమూఁడు స్తోత్రీయములు కలవు. ఈ స్తోమమునకు దేవతలకు త్రయస్త్రింశత్త్వ రూప సంఖ్యా సామ్యము కలదు. యజమానుఁడు 'దేవతలందు ఏ ఫలము కలదో, ఆ ఫలము తనకు ఉండుఁగాక' అని యభిలషించి యాగమును చేయును కదా! కావున త్రయస్త్రింశ స్తోమము అవశ్యంభావి. ఇచట ఆఱవదియైన త్రయస్త్రింశ స్తోమము ప్రశంసింపఁబడినది.

**అర్థము:** యః వై=ఏ యజమానుఁడైతే, పరమతామ్=ఉత్తమత్వమును, గచ్ఛన్తమ్=పొందుచున్నదియు, స్తోమానామ్=స్తోమములలో, అవమమ్=అల్పసంఖ్యాక మైనదియునగు త్రివృత్ స్తోమమును, వేద=తెలిసికొనెనో, సః=అతఁడు, పరమతామ్=ఉత్తమత్వ మును, గచ్ఛతి ఏవ=తప్పక పొందును. త్రివృత్ వై=త్రివృత్ స్తోమమే, స్తోమానామ్=స్తోమములలో, అవమః=అల్పసంఖ్యాక మైనది. త్రివృత్=త్రివృత్ స్తోమము, పరమః=ఉత్తమము. యః, ఏవమ్, వేద; సః, పరమతామ్, గచ్ఛతి ఏవ. ఈ వాక్యము ఉపసంహార సూచకముగ ద్విరుక్త మైనది.

**తాత్పర్యము:** త్రివృత్ స్తోమము స్తోమములలో అల్పసంఖ్యాకము కనుక అవమము. ఉత్తమము కూడ. అతిరాత్ర యాగమునందు అంతమందు కూడ త్రివృత్ స్తోమము ప్రయోగించఁబడును. కనుక ఉత్తమ మగును. ఈ త్రివృత్ స్తోమము అవమము (అల్పసంఖ్యాకము), ఉత్తమము కూడ అని తెలిసికొనిన యజమానుఁడు నిశ్చయముగ ఉత్తమత్వమును పొందును. స్తోమములలో త్రివృత్ స్తోమమే అవమము. అది పరమము కూడ. "య ఏవం వేద" అను వాక్యము ఉపసంహారార్థము ద్విరుక్తమైనది. ఇచట అతిరాత్రగత విశేషమును విధింప నిచ్ఛతో ప్రశంసచేయఁబడినది.

తృతీయానువాకము సమాప్తము.

## అథ సప్తమకాణ్డే ప్రథమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః

మూలము : [1]అఙ్గిరసో వై సత్రమాసత తే సువర్గం లోకమాయన్తేషాగ్ం హవిష్మాగ్‍శ్చ హవిష్కృచ్చాహీయేతాం తావ
కామయేతాగ్ం సువర్గం లోకమియావేతి తావేతం ద్విరాత్ర మపశ్యతాం తమాఽహరతాం తేనాయజేతాం
తతో వై తౌ సువర్గం లోకమైతాం య ఏవం విద్వాన్ద్విరాత్రేణ యజతే సువర్గమేవ లోకమేతి [2]తావైతాం
పూర్వేణాహ్నాఽగచ్ఛతా ముత్తరేణ (౧)అభిప్లవః పూర్వ మహ ర్భవతి గతిరుత్తరం [3]జ్యోతిష్టోమోఽగ్నిష్టోమః
పూర్వ మహర్భవతి తేజ స్తేనావ రున్ధే సర్వస్తోమోఽతిరాత్ర ఉత్తరగ్ం సర్వస్యాఽఽప్త్యై సర్వస్యావరుద్ధ్యై
[4]గాయత్రం పూర్వేఽహన్త్సామ భవతి తేజో వై గాయత్రీ గాయత్రీ బ్రహ్మవర్చసం తేజ ఏవ బ్రహ్మవర్చస
మాత్మన్ధత్తే త్రైష్టుభముత్తర ఓజో వై వీర్యం త్రిష్టుగోజ ఏవ వీర్య మాత్మన్ధత్తే [5]రథంతరం పూర్వే (౨)అహ
న్త్సామ భవతీయం వై రథంతర మస్యామేవ ప్రతి తిష్ఠతి బృహదుత్తరేఽసౌ వై బృహదముష్యామేవ
ప్రతి తిష్ఠతి [6]తదాహుః క్వ జగతీ చానుష్టుప్చేతి వైఖానసం పూర్వేఽహన్త్సామ భవతి తేన జగత్యై నైతి
షోడశ్యుత్తరే తేనానుష్టుభో [7]ఽథాఽఽహు ర్యత్స మానేఽర్ధమాసే స్యాతామన్యతరస్యాహ్నో వీర్యమను
పద్యేతేత్యమావాస్యాయాం పూర్వమహ ర్భవత్యుత్తరస్మి న్నుత్తరం నానైవార్ధమాసయో ర్భవతో నానావీర్యే
భవతో [8]హవిష్మన్నిధనం పూర్వమహర్భవతి హవిష్కృన్నిధన ముత్తరం ప్రతిష్ఠిత్యై(౩)॥

[ఉత్తరేణ రథంతరం పూర్వేఽష్టైకవిగ్‍శతిశ్చ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమ ప్రపాఠకే చతుర్థోఽనువాకః॥౪॥

## వేదార్థదీపిక

అవతారిక : తృతీయానువాకమునందు సర్వస్తోమ రూపమైన అతిరాత్ర యాగము విహితమైనది. అది ఏకాహ క్రతువు కనుక దానిచే ఏకాహ క్రతువులన్నియు నుపలక్షితము లైనవి. ఇఁక అహీన నామకములైన ద్విరాత్రాది యాగములు క్రమముగ చెప్పఁబడుచున్నవి. ఈ ద్విరాత్ర యాగములలో నాలుగు భేదములు కలవు. వీనిలో వ్యుష్టిద్విరాత్ర మనునది రాజులకు విహితమైనది. ఈ చతుర్థానువాకమునందు అంగిరస మహర్షుల ద్విరాత్ర యాగము విధింపఁబడుచున్నది.

1. అర్థము : అఙ్గిరసః=అంగిరస మహర్షులు సత్రమ్ ఆసత వై=సత్ర యాగ మనుష్ఠించిరఁట. తే=ఆ మహర్షులు, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఆయన్=పొందిరి. తేషామ్=ఆ యంగిరసులలో, హవిష్మాన్ చ=హవిష్మంతుఁడను నతఁడును, హవిష్కృత్ చ=హవిష్కృత్తను నతఁడును, అహీయేతామ్=హీనులైరి. సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఇయావ ఇతి=పొందుదుము గాక అని, తౌ=ఆ యుభయ మహర్షులు, అకామయేతామ్=అభిలషించిరి. తౌ= ఆ యిద్దఱు, ఏతం ద్విరాత్రమ్=ఈ ద్విరాత్ర యాగమును, అపశ్యతామ్=కనుఁగొనిరి. తమ్ ఆహరతామ్=ఆ యాగమున కవసరమైన సామగ్రిని సంపాదించిరి. తేన అయజేతామ్=దానిచే యాగము చేసిరి. తేన వై=ఆ ద్విరాత్ర యాగానుష్ఠానము చేతనే, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఐతామ్=పొందిరి. యః=ఏ పురుషుఁడు, ఏవం విద్వాన్=ఈ విధముగ తెలిసికొనినవాఁడై, ద్విరాత్రేణ యజతే=ద్విరాత్ర యాగము చేయునో, సః=అతఁడు, సువర్గం లోకమ్=స్వర్గలోకమును, ఏత్యేవ=నిశ్చయముగ పొందును.

తాత్పర్యము : అంగిరస మహర్షులు సత్రయాగము చేసి స్వర్గమును పొందిరి. వారిలో హవిష్మంతుఁడు హవిష్కృత్తు అను మహర్షులు స్వర్గమును పొందియు హీనులైరి. అనఁగా స్వర్గమునుండి తొలఁగిరి. వా రుభయులు మఱల స్వర్గమును పొందవలెనని తలంచి స్వర్గసాధనముగా ద్విరాత్ర నామక యాగమును కనుఁగొని (నిశ్చయించి) ఆ యాగమున కవసరమైన సామగ్రిని సంపాదించి దానిచే ద్విరాత్ర యాగము ననుష్ఠించి ఆ యనుష్ఠానముచే స్వర్గము నొందిరి. కావున ఇతరుఁడు కూడ స్వర్గము నొందుటకై ద్విరాత్ర యాగము నాచరించవలెను. ఇచట ద్విరాత్రయాగము విధింపఁబడినది.

2. అర్థము : తౌ=ఆ హవిష్మద్ధవిష్కృ న్నామక ఋషులు, పూర్వేణ అహ్నా=ద్విరాత్ర గత పూర్వాహస్సుచే (ఏక దిన సాధ్య స్తోమ ప్రయోగముచే), ఐతామ్=స్వర్గమును ప్రవేశించిరి. ఉత్తరేణ=ద్వితీయ దినము(న అనుష్ఠితమైన అతిరాత్రము)చే, అగచ్ఛతామ్=స్వర్గమును పొందిరి. అభిప్లవః=అభిప్లవము, పూర్వాహః భవతి=పూర్వాహస్సు అగుచున్నది. గతిః=గతి, ఉత్తరమ్=ఉత్తరాహస్సు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : ఇచట అహశ్శబ్దముచే ఏకదిన సాధ్య స్తోమప్రయోగము (లక్షణచే) చెప్పఁబడుచున్నది. అభిప్లవ నామకమైన ఒకానొక షడహయాగ విశేషము కలదు. ఆ షడహ యాగముయొక్క ప్రథమ దినమునందు జ్యోతిష్టోమ ప్రథమ సంస్థా రూపమైన అగ్నిష్టోమము విహిత మైనది. ఆ యగ్నిష్టోమమే యిచట అభిప్లవ శబ్దముచే (లక్షణయా) చెప్పఁబడుచున్నది. ఆ యగ్నిష్టోమాత్మకమైన అభిప్లవము ఈ ద్విరాత్రయాగమునందు పూర్వాహస్సు అగుచున్నది. అనఁగా పూర్వదినమునందు అనుష్ఠేయము. 'గమ్యతే స్వర్గః యేన అతిరాత్రేణ సః అయమ్ అతిరాత్రవిశేషః గతిః'. ఈ యతిరాత్రముచే స్వర్గము గమ్యమాన మగుచున్నది కనుక, అతిరాత్రము గతి యనఁబడుచున్నది. ఇది ఉత్తరాహస్సు అగుచున్నది. అనఁగా ద్వితీయ దినమందు అతిరాత్రము అనుష్ఠేయము. ఇచట అహర్విశేషము విధింపఁబడినది.

3. అర్థము : జ్యోతిష్టోమః అగ్నిష్టోమః=జ్యోతిష్టోమ ప్రథమ సంస్థారూపమైన అగ్నిష్టోమము, పూర్వమ్ అహః భవతి=షడహ యాగముయొక్క ప్రథమ దినమునందు అనుష్ఠేయమగుచున్నది. తేన=తదనుష్ఠానముచే, తేజః=తేజస్సును, అవరున్ధే=పొందుచున్నాఁడు. సర్వస్తోమః=సర్వ స్తోమ రూపమైన, అతిరాత్రః=అతిరాత్రయాగము, ఉత్తరమ్=ఉత్తర దినమునందు అనుష్ఠేయము, భవతి=అగుచున్నది. ఏతత్=ఈ సర్వస్తోమానుష్ఠానము, సర్వస్య ఆప్త్యై=సర్వఫలముయొక్క ప్రాప్తి కొఱకు, సర్వస్య అవరుద్ధ్యై=సర్వఫలముయొక్క స్వాధీనతకొఱకు, భవతి=అగుచున్నది.

తాత్పర్యము : జ్యోతిష్టోమముయొక్క ప్రథమ సంస్థారూపము అగ్నిష్టోమమని వెనుక చెప్పఁబడినది. ఆ యగ్నిష్టోమమునందు త్రివృదాది స్తోమముల ప్రయోగము కలదు. ఆ నాలుగు స్తోమముల ప్రయోగము షడహ యాగముయొక్క ప్రథమ దినమునందు చేయవలెను. తదనుష్ఠానముచేత యజమానుఁడు తేజస్సును పొందును. అతిరాత్ర యాగమునందు త్రివృదాది స్తోమముల నాలుగింటితోఁబాటు త్రిణవ త్రయస్త్రింశ స్తోమముల ప్రయోగము కలదు. కనుక అతిరాత్రము సర్వస్తోమ రూపమైనది. షడహ యాగముయొక్క ఉత్తర (ద్వితీయ) దినమునందు సర్వస్తోమముల ప్రయోగము చేయవలెను. ఆ సర్వస్తోమ ప్రయోగరూపమైన అనుష్ఠానముచేత యజమానుఁడు ఇదివఱలో పొందనిది సర్వము పొందును. మఱియు పొందినది సర్వము స్వాధీన మగును. ఇచట పూర్వోక్తార్థమును స్పష్టీకరించుచు శ్రుతి స్తోమ విశేషములను విధించినది.

4. అర్థము : గాయత్రం సామ=గాయత్ర నామక సామము, పూర్వే అహన్=ద్విరాత్ర యాగముయొక్క పూర్వదినమునందు, భవతి=గానము చేయఁబడినదియై ఉండవలెను. గాయత్రీ=గాయత్రీ ఛందస్సు, తేజః వై=తేజస్స్వరూపమే. గాయత్రీ=గాయత్రి, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చస రూపము. (అయమ్=ఈ గానము చేసిన యజమానుఁడు) తేజః=తేజస్సును, బ్రహ్మవర్చసమ్=బ్రహ్మవర్చసమును, ఆత్మన్=తనయందు, ధత్తే ఏవ=తప్పక ధరించును. త్రైష్టుభమ్=త్రైష్టుభ సామము, ఉత్తరే=ద్విరాత్ర యాగముయొక్క ఉత్తర (ద్వితీయ) దినమునందు, భవతి=గానము చేయఁబడినదై ఉండవలెను. త్రిష్టుక్=త్రిష్టుక్ఛందస్సు, ఓజః=ఓజఃప్రదము, వీర్యమ్ ఏవ=ఇంద్రియ సామర్థ్య ప్రదమే. (తత్=ఆ కారణమువలన, యజమానః=యజమానుఁడు,) ఓజః=శారీర బలమును, వీర్యమ్=ఇంద్రియ సామర్థ్యమును, ఆత్మన్=తనయందు, ధత్తే ఏవ=తప్పక ధరించును.

తాత్పర్యము : గాయత్రీ ఛందస్కమైన ఋక్కునందు పుట్టిన సామము గాయత్ర సామము. ఈ గాయత్ర సామమును హోత కభిముఖముగ పఠింపఁదగిన ఋక్కునందు ద్విరాత్ర యాగముయొక్క ప్రథమ దినమునందు గానము చేయవలెను. గాయత్రి అగ్నితోఁగూడ పుట్టుటచే తేజస్స్వరూప మయినది. బ్రాహ్మణానుష్ఠేయము కనుక బ్రహ్మవర్చస రూపమైనది. కనుక ఈ విధముగ గాయత్ర సామమును గానము చేసిన యజమానుఁడు తేజస్సును బ్రహ్మవర్చసమును తప్పక పొందును. త్రైష్టుభమను పేరుతో సామము లేకున్నను త్రిష్టుప్ఛందస్కమైన ఋక్కునందు పుట్టుటచే త్రైష్టుభ సామమని ఈ మంత్రమున ఆమ్నాతమైనది. ఈ త్రైష్టుభ సామమును ద్విరాత్ర యాగముయొక్క ద్వితీయ దినమునందు గానము చేయవలెను. త్రిష్టుప్ ఛందస్సు ఓజః ప్రదమగుటచే ఓజస్స్వరూపము, ఇంద్రియ సామర్థ్యప్రద మగుటచే వీర్యస్వరూపము కూడ నగుచున్నది. త్రైష్టుభ సామగానముచే యజమానుఁడు శారీర బలమును, ఇంద్రియ సామర్థ్యమును తప్పక తనయందు ధరించును. ఇచట హోతను గూర్చి ప్రయోక్తవ్యమైన స్తోత్రమునందు దినభేదముచే సామవిశేషము విధింపఁబడినది.

5. అర్థము : రథంతరం సామ=రథంతర సామము, పూర్వే అహన్=ద్విరాత్ర యాగముయొక్క పూర్వ (ప్రథమ) దినమునందు, భవతి=గానము చేయవలసినదై యుండవలెను. ఇయం వై=ఈ పృథివియే, రథంతరమ్=రథంతర సామము. (అతః=ఈ సామగానము చేయుటవలన, అయమ్=ఈ యజమానుఁడు,) అస్యామ్=ఈ పృథివియందు, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁ డగుచున్నాఁడు. బృహత్=బృహత్సామము, ఉత్తరే=ద్విరాత్రముయొక్క ఉత్తర (ద్వితీయ) దినమునందు, భవతి=గానము చేయవలసినదై యుండవలెను. అసౌ వై=స్వర్గలోకమే, బృహత్=బృహత్సామము. అముష్యామేవ=దివియందే, ప్రతితిష్ఠతి=ప్రతిష్ఠితుఁడగును.

తాత్పర్యము : రథంతర సామమును ద్విరాత్ర యాగ ప్రథమదినమునందు, బృహత్సామమును ద్వితీయ దినమునందును గానము చేయవలెను. రథంతర సామము పృథివియందు ప్రతిష్ఠా హేతు వగుటచే పృథివీరూపముగాను, బృహత్సామము ద్యులోక ప్రాప్తి హేతు వగుటచే ద్యులోక స్వరూపముగాను వర్ణింపఁబడినవి. కనుక యథోక్త ప్రకారము రథంతర బృహత్సామములను గానముచేయుటవలన యజమానుఁడు పృథివియందు ప్రతిష్ఠను పొంది, దివిని పొందును. ప్రకృత యాగమునందు బృహద్రథంతర సామములకు ఐచ్ఛిక వికల్పము. ఇచట ఆ సామములకు దినభేదముచే వ్యవస్థ చేయఁబడినది

6. అర్థము : జగతీ చ=జగతీ చ్ఛందస్సును, అనుష్టుప్ చ=అనుష్టుప్ ఛందస్సును, క్వ=ఎచ్చట? ఇతి=అను ప్రశ్నయందు, తత్ ఆహుః=ఆ ప్రశ్నకు సమాధానముగా అభిజ్ఞు లీ విధముగ చెప్పుచున్నారు. పూర్వే అహన్=ద్విరాత్ర యాగముయొక్క పూర్వ దినమునందు, వైఖానసం సామ=వైఖానస నామకమైన సామము, భవతి=గానము చేయువలసినదై యుండవలెను. తేన=ఆ సామగానముచే, జగత్యై=జగతీ చ్ఛందస్సు సకాశమునుండి, న ఏతి=అతిరాత్రయాగము తొలఁగిపోవుట లేదు. షోడశి=షోడశి నామక సామము, ఉత్తరే=ద్విరాత్రము యొక్క ఉత్తర దినమునందు, భవతి=గానము చేయువలసినదై ఉండవలెను. తేన=ఆ షోడశిసామగానముచేత, అనుష్టుభః=అనుష్టుప్ఛందస్సు సకాశమునుండి, నైతి=ద్విరాత్ర యాగము తొలఁగి పోవుట లేదు.

తాత్పర్యము : ద్విరాత్రము రెండు దినములందే చేయువలసిన యాగము. ఆ రెండు దినములలో పూర్వదినమునందు గాయత్రీ ఛ్ఛందస్క ఋక్కునందు ఉత్పన్నమైన గాయత్రసామము గానము చేయఁబడినది. ఉత్తర దినమునందు త్రిష్టు బుత్పన్న త్రైష్టుభసామము గానము చేయఁబడినది. ద్విరాత్ర యాగమునందు రెండే దినములు కాని, మూఁడు నాలుగు దినములు లేవు. జగత్యనుష్టుప్ఛందస్క ఋక్కులం దుత్పన్నమైన సామములు మిగిలియున్నవి. ఆ జగత్యనుష్టుప్పులనుండి ద్విరాత్ర యాగము తొలఁగిపోవుచున్నది కదా! -- అని బ్రహ్మవాదులు ప్రశ్నించుచున్నారు. కొందఱు అభిజ్ఞులు ఈ ప్రశ్నకు ఈ క్రిందివిధముగ సమాధానము చెప్పుచున్నారు.

బృహతీ ఛ్ఛందస్క ఋక్కునందు ఉత్పన్నమైన వైఖానస నామక సామమును ద్విరాత్రయాగముయొక్క పూర్వ దినమునందు గానము చేయవలెను. ముప్పదియాఱు అక్షరములు గల బృహతీ ఋక్కును నాలుగు మారులు ఆవృత్తి చేయఁగా, అష్టాచత్వారింశ దక్షరములు(48)గల జగతీ ఛ్ఛందస్క ఋక్కులు మూఁడు ఏర్పడును.. జగతీ త్రయముయొక్క అక్షరసంఖ్య (144) బృహతీ చతుష్టయ సంఖ్య(144)తో సమానము. దీనివలన వైఖానస నామక సామము ఏర్పడును. ఏతత్సామ గానము ద్విరాత్ర పూర్వదినమునందు చేయఁబడుటచే ద్విరాత్రము జగతిసమీపమునుండి తొలఁగి పోవుట లేదు.

ఈ మంత్రమునందలి 'షోడశి' శబ్దముచేత షోడశస్తోత్రమునందు గానము చేయఁబడుచున్న 'గౌరివీత' నామక సామము చెప్పఁబడుచున్నది. ఈ సామమును ద్విరాత్రముయొక్క ఉత్తరాహస్సునందు గానము చేయవలెను. తదాధారభూత ఋక్కు నవలంబించి పూర్వమువలెనే అనుష్టుప్పును సంపాదించవలెను. ఈ షోడశి (గౌరవీత) సామము ఉత్తర దినమునందు గానము చేయఁబడుటచే, ఈ ద్విరాత్ర యాగము అనుష్టుప్సకాశమునుండి తొలఁగి పోవుట లేదు. (దినభేదముచే వ్యవస్థితమైన మఱియొక సామము ఇచట విధించఁబడినది.)

7. అర్థము : అథ=మఱియు, సమానే అర్ధమాసే=సమానమైన అర్ధమాసమునందు, (కృష్ణ పక్షమునందు కాని, శుక్ల పక్షమునందు కాని,) స్యాతాం యత్=ద్విరాత్ర దినములు రెండును ఉండునెడల, అన్యతరస్య అహ్నః=ఆ రెండు దినములలో ఏదియేని ఒక్క దినముయొక్క, వీర్యమ్ అనుపద్యేత=సామర్థ్యమే కలుగును. ఇతి=అని, ఆహుః=బ్రహ్మవిదులు చెప్పుచు న్నారు. అమావాస్యాయామ్=అమావాస్యయందు, పూర్వమ్ అహః=ద్విరాత్రముయొక్క పూర్వదినము, భవతి=కావలెను. ఉత్తరస్మిన్=అమావాస్యకు ఉత్తరపు దినమునందు, ఉత్తరమ్=ద్విరాత్రముయొక్క ఉత్తర దినము, భవతి=కావలెను. (తథా సతి=అట్లు కాఁగా,) నానా ఏవ=ద్విరాత్రముయొక్క నానా దినములే, అర్ధమాసయోః=అర్ధమాసములైన కృష్ణపక్ష శుక్లపక్షములందు, భవతః=ఉంటున్నవి. నానావీర్యే=నానాసామర్థ్యములే, భవతః=కలుగుచున్నవి.

తాత్పర్యము : కృష్ణపక్షము కాని, శుక్లపక్షము కాని ఒక అర్ధమాసము. ద్విరాత్ర యాగముయొక్క రెండు దినములు ఒకపక్షమునందే అయినచో, ఒక పక్షమునకు ఎంత సామర్థ్య ముండునో, అంత సామర్థ్యమే కలుగునని బ్రహ్మవిదులు చెప్పుచున్నారు అందువలన ద్విరాత్ర యాగముయొక్క ప్రథమ దినము అమావాస్యగాను, రెండవ దినము అమావాస్యకు మఱునాడు కావలయును. అట్లు అయినచో ద్విరాత్ర యాగము రెండు అర్ధమాసములందును అనుష్ఠించినట్లగును. అప్పుడు రెండు పక్షముల సామర్థ్యము లభించును. (ఇచట దినద్వయమునకు పక్షవ్యవస్థ విధించఁబడినది.)

**8. అర్థము :** హావిష్మన్నిధనమ్=హావిష్మచ్ఛబ్దరూప నిధనము, పూర్వమ్ అహః భవతి=ద్విరాత్ర యాగముయొక్క పూర్వదినము కావలెను. హావిష్కృన్నిధనమ్=హావిష్కృచ్ఛబ్దరూప నిధనము, ఉత్తరమ్=ఉత్తరాహస్సు కావలెను. ఏతత్=ఇది, ప్రతిష్ఠిత్యై=ప్రతిష్ఠకొఱకు, (సంపద్యతే=సంపన్న మగుచున్నది.)

**తాత్పర్యము :** పంచధా విభక్తమైన సామముయొక్క పంచమ భాగము నిధనము. హావిష్మత్పబ్దరూప నిధనము కల దినము హావిష్మన్నిధనము. అనఁగా ద్విరాత్రయాగమునందలి పూర్వ దినమునందు హావిష్మచ్ఛబ్దమును ప్రయోగింపవలెను ఈ విధముగ ద్విరాత్రముయొక్క ఉత్తర దినమునందు 'హావిష్కృత్' అను శబ్దమును ప్రయోగింపవలెను. ఇట్లు ప్రయోగించుటవలన నిధనములు రెండు అగుటచే పాదసాదృశ్య మేర్పడుచున్నది. రెండు పాదములు కల యజమానునకు ప్రతిష్ఠ సిద్ధించుచున్నది. మానవుఁడు రెండు పాదములచే నిలుచుండుట కాని, నడచుట కాని చేయును కదా! అదియే ప్రతిష్ఠ. ఇచట దినభేదముచే నిధనవిశేషము విధింపఁబడినది

**చతుర్థానువాకము సమాప్తము.**

## అథ సప్తమకాణ్డే ప్రథమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః

మూలము: [1]ఆపో వా ఇదమగ్రే సలిల మాసీత్తస్మి న్ప్రజాపతి ర్వాయుర్భూత్వా ఽచరత్స ఇమా మపశ్యత్తాం వరాహో భూత్వాఽహరత్తాం విశ్వకర్మా భూత్వా వ్యమార్ట్సాఽప్రథత సా పృథివ్యభవ త్తత్పృథివ్యై పృథివిత్వం [2]తస్యామశ్రామ్య త్ప్రజాపతిః స దేవానసృజత వసూన్రుద్రానాదిత్యాన్తే దేవాః ప్రజాపతి మబ్రువన్ప్ర జాయామహా ఇతి సోఽబ్రవీత్ (౧) యథాఽహం యుష్మాగ్ంస్తపసా ఽసృక్ష్యేవం తపసి ప్రజనన మిచ్ఛధ్వమితి తేభ్యోఽగ్ని మాయతనం ప్రాయచ్ఛ దేతే నాఽఽయతనేన శ్రామ్యతేతి తేఽగ్నినాఽఽయతనేనాశ్రామ్యన్తే సంవత్సర ఏకాం గామసృజన్త తాం వసుభ్యో రుద్రేభ్య ఆదిత్యేభ్యః ప్రాయచ్ఛన్నేతాగ్ం రక్షధ్వమితి తాం వసవో రుద్రా ఆదిత్యా అరక్షన్త సా వసుభ్యో రుద్రేభ్య ఆదిత్యేభ్యః ప్రాజాయత త్రీణి చ (౨) శతాని త్రయస్త్రిగ్ంశతం చాథ సైవ సహస్రతమ్యభవ [3] త్తే దేవాః ప్రజాపతి మబ్రువ న్సహస్రేణ నో యాజయేతి సోఽగ్నిష్టోమేన వసూనయాజయత్త ఇమం లోకమజయన్తచ్చాదదుః స ఉక్థ్యేన రుద్రానయాజయత్తేఽన్తరిక్షమజయ న్తచ్చాదదుః సోఽతిరాత్రేణాఽఽదిత్యానయాజయత్తేఽముం లోకమజయ న్తచ్చాదదు [4]స్తదన్తరిక్షమ్ (3)వ్యవైర్యత తస్మాద్రుద్రా ఘాతుకా అనాయతనా హి తస్మాదాహుః శిథిలం వై మధ్యమ మహస్త్రిరాత్రస్య వి హి తదవైర్యతేతి త్రైష్టుభం మధ్యమస్యాహ్న ఆజ్యం భవతి సంయానాని సూక్తాని శగ్ంసతి షోడశినగ్ం శగ్ంసత్యహ్నో ధృత్యా అశిథిలంభావాయ [5]తస్మాత్త్రిరాత్రస్యాగ్నిష్టోమ ఏవ ప్రథమమహః స్యాదథోక్థ్యోఽథాతిరాత్ర ఏషాం

లోకానాం విధృత్యై 6త్రీణి త్రీణి శతాన్యనూచీనాహ మవ్యవచ్ఛిన్నాని దదాతి (౪)ఏషాం లోకానామను
సంతత్యై 7దశతం న వి ఛిన్ద్యాద్విరాజం నేద్విచ్ఛినదానీ 8త్యథ యా సహస్రతమ్యాసీ త్తస్యామిన్ద్రశ్చ
విష్ణుశ్చ వ్యాయచ్ఛేతాగ్ం స ఇన్ద్రోఽమన్యతానయా వా ఇదం విష్ణుః సహస్రం వర్క్ష్యత ఇతి తస్యా
మకల్పేతాం ద్విభాగ ఇన్ద్ర స్తృతీయే విష్ణు స్తద్వా ఏషాఽభ్యనూచ్యత ఉభా జిగ్యథురితి 9తాం వా
ఏతా మచ్ఛావాకః (౫)ఏవ 10శగ్ంసత్యథ యా సహస్రతమీ సా హోత్రే దేయేతి హోతారం వా
అభ్యతిరిచ్యతే యదతిరిచ్యతే హోతాఽనాప్తస్యాఽఽపయితా 11ఽథాఽఽహురున్నేత్రే దేయేత్యతిరిక్తా వా
ఏషా సహస్రస్యాతిరిక్త ఉన్నేతర్త్విజా 12మథాఽఽహుః సర్వేభ్యః సదస్యేభ్యో దేయేత్య 13థాఽఽహు
రుద్రాకృత్యా సా వశం చరే 14దిత్యథాఽఽహు ర్బ్రహ్మణే చాగ్నీధే చ దేయేతి (౬)ద్విభాగం
బ్రహ్మణే తృతీయ మాగ్నీధ ఐన్ద్రో వై బ్రహ్మా వైష్ణవో ఽగ్నీద్యథైవ తావకల్పేతామి 15త్యథాఽఽహుర్యా
కల్యాణీ బహురూపా సా దేయే 16త్యథాఽఽహుర్యా ద్విరూపోభయత ఏనీ సా దేయేతి సహస్రస్య
పరిగృహీత్యై 17తద్వా ఏతత్సహస్రస్యాయనగ్ం సహస్రగ్ం స్తోత్రీయాః సహస్రం దక్షిణాః సహస్రసంమితః
సువర్గో లోకః సువర్గస్య లోకస్యాభిజిత్యై (౭)॥

[అబ్రవీచ్చ తదన్తరిక్షం దదాత్యచ్ఛావాకశ్చ దేయేతి సప్తచత్వారిగ్ంశచ్చ।]

ఇతి కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయ సంహితాయాం సప్తమాష్టకే ప్రథమ ప్రపాఠకే పఞ్చమోఽనువాకః॥(౫)॥

## వేదార్థదీపిక

అవతారిక : చతుర్థానువాకమునందు ద్విరాత్రయాగ మభిహితమైనది. ఇంక త్రిరాత్రయాగమును విధించుటకు ముందు ఇచట ఒక

ఆఖ్యాయిక చెప్పఁబడుచున్నది.

అర్థము : ఇదమ్=ఈ కనఁబడుచున్న గిరినదీసముద్రాదికమైన జగత్తు, అగ్రే=పృథివ్యుత్పత్తికి పూర్వము, సలిలమ్=జలముగా, ఆసీత్=ఉండెను. (తదా=అప్పుడు,) ఆపో వై=ఉదకములే, (ఆసన్=ఉండెను.) (తదానీమ్=అప్పుడు,) ప్రజాపతిః=ప్రజాపతి, వాయుః=వాయువుగా, భూత్వా=ఉండి, అచరత్=సంచరించెను. సః=ఆ ప్రజాపతి, ఇమామ్=ఈ పృథివిని, అపశ్యత్=చూచెను. వరాహః భూత్వా=వరాహముగా అయి, తామ్=ఆ పృథివిని, ఆహరత్=పైకి తీసెను. విశ్వకర్మా=విశ్వకర్మగా, భూత్వా=అయి, తామ్=ఆ పృథివిని, వ్యమార్ట్=విశేషముగ శుభ్రము చేసెను. సా=అది, అప్రథత=విస్తరించెను. సా=అది, పృథివీ=పృథివిగా, అభవత్=అయినది. తత్=ఆ కారణమువలన, పృథివ్యై=పృథివికి, పృథివిత్వమ్=విస్తరించెను అను నర్థమున 'పృథివి' అను పేరు సిద్ధించినది.

తాత్పర్యము : పృథివియొక్క ఉత్పత్తికి పూర్వము ఈపరిదృశ్యమానమైన గిరి నదీ సముద్రాదికమైన జగత్తు సలిలము (ఉదకము)గా నుండెను. ఆ ఉదకమునందే కేవలము జలములే కాని, తత్కార్యమైన భూతాంతరము లేదు. అప్పుడు మూర్తపదార్థమైన ప్రజాపతి ఉండుటకు స్థానము లేకపోవుటచే ఆ ప్రజాపతి వాయువుగా అయి ఆ ఉదకమునందు సంచరించెను. సంచరించియు నతఁడు సలిలమునందు నిమగ్నమైయున్న భూమిని చూచి తాను వరాహ రూపమును ధరించి, దంష్ట్రాగ్రముచే ఆ భూమిని ఉదకముయొక్క పైభాగమునకు తెచ్చెను. తెచ్చియు నతఁడు వరాహ రూపమును విసర్జించి విశ్వకర్మఅయి విశేషముగ శుద్ధి చేసి ఆ భూమియందలి ద్రవమును తొలఁగించి దానిని విస్తరింపఁజేసెను. అది విస్తరించి పృథివి యైనది. ఆ పృథివికి 'పృథుత్వాత్ పృథివీ' = విశాలమైనది అను నర్థమున 'పృథివి' అను పేరు ఏర్పడినది. అప్నువన్తీతి ఆపః. 'ఆప్లౄ= వ్యాప్తౌ' వ్యాపించునది. సరతీతి సలిలమ్. "సృ=గతౌ"=ప్రవహించునది. రలలకు అభేదము. "షల=గతౌ"=పోవునది. ఇచట ఆఖ్యాయికారూపమున పృథివ్యుత్పత్తి చెప్పఁబడినది.

2. అర్థము : ప్రజాపతిః=ప్రజాపతి, తస్యామ్=ఆ పృథివియందు, అశ్రామ్యత్=శ్రమించెను. (తపస్సు చేసెను). సః=ఆ ప్రజాపతి, వసూన్ రుద్రాన్ ఆదిత్యాన్ దేవాన్=వసు రుద్రాదిత్యు లనెడి దేవతలను, అసృజత=సృజించెను. తే దేవాః=ఆ దేవతలు, ప్రజాయామహై ఇతి=ప్రజోత్పాదనము చేసెదమని, ప్రజాపతిమ్=ప్రజాపతిని, అబ్రువన్=అడిగిరి. అహమ్=నేను, యథా=ఏ విధముగ, యుష్మాన్=మిమ్ము, తపసా=తపస్సుచేత, అసృక్షి=సృజించితినో, ఏవమ్=ఈ విధముగ, తపసి=తపస్సు, (కృతే సతి=చేయఁబడిన దగుచుండఁగా,) ప్రజననమ్=ప్రజోత్పాదనమును, ఇచ్ఛధ్వమ్=అభిలషించుఁడు, ఇతి=అని, సః=ఆ ప్రజాపతి, అబ్రవీత్=పలికెను. (తతః=పిమ్మట,) తేభ్యః=ఆ దేవతల కొఱకు, ఏతేన ఆయతనేన=ఈ ఆధారముచే, శ్రామ్యతేతి=తపస్సు చేయుఁడని, అగ్నిమ్=అగ్నిని, ఆయతనమ్=హోమరూప తపస్సునకు ఆధారమునుగా, ప్రాయచ్ఛత్=ఇచ్చెను. తే=ఆ దేవతలు, ఆయతనేన అగ్నినా=హోమాధారమైన అగ్నిచేత, అశ్రామ్యన్=శ్రమించిరి (తపస్సు చేసిరి). తే=ఆ దేవతలు, సంవత్సరే=సంవత్సరమునందు, ఏకాం గామ్=ఒక గోవును, అసృజన్త=సృజించిరి. సః=ఆ ప్రజాపతి, ఏతామ్=ఈ గోవును, రక్షధ్వమ్ ఇతి=రక్షించుఁడని, వసుభ్యః రుద్రేభ్యః ఆదిత్యేభ్యః=వసురుద్రాదిత్యులకొఱకు, తామ్=ఆ గోవును, ప్రాయచ్ఛత్=ఇచ్చెను. తామ్=ఆ గోవును, వసవః రుద్రాః ఆదిత్యాః=వసురుద్రాదిత్యులు, అరక్షన్త=రక్షించిరి. సా=ఆ గోవు, వసుభ్యః=వసువులకొఱకు, త్రీణి చ శతాని త్రయస్త్రింశతం చ= మూఁడు వందల ముప్పదిమూఁడు గోవులను, ప్రాజాయత=ఉత్పాదించెను. రుద్రేభ్యః త్రీణి చ శతాని త్రయస్త్రింశతం చ ప్రాజాయత. ఆదిత్యేభ్యః త్రీణి చ శతాని త్రయస్త్రిం శతం చ, ప్రాజాయత. అథ=అనంతరము, సైవ=ఆ గోవే, సహస్రతమీ=సహస్ర సంఖ్యాపూరణి, అభవత్=అయినది.

తాత్పర్యము : ఆ ప్రజాపతి తన శరీరముతోనే ఆ భూమియందు ఉండి సృజింప నిచ్ఛకలవాఁడై తపస్సు చేసెను. ఆ తపస్సామర్థ్యమువలన వసురుద్రాదిత్యులనెడి దేవతలను సృజించెను. ఆ దేవతలు ప్రజాపతిని గూర్చి ప్రజోత్పాదనోపాయము నడిగిరి. మీరు కూడ నావలె తపస్సు చేసి ప్రజోత్పాదనము నభిలషించుఁడని ప్రజాపతి పలికి హోమరూప తపస్సున కాధారమైన అగ్నిని వారికొసఁగి ఆ యగ్నిచే హోమలక్షణ తపస్సు చేయుఁడని చెప్పెను. వారు సంవత్సర

కాలము తపస్సుచేసి పిమ్మట అందఱివి కలపి ఒక గోవును సృజించిరి. ప్రజాపతి ఆ గోవును రక్షణార్థము వసువుల కొసఁగెను. అది వసువులకొఱకు మూఁడు వందల ముప్పదిమూఁడు గోవుల నుత్పాదనము చేసెను. అనంతరము రుద్రులకు ఆదిత్యులకు వరుసగా ఆ గోవును ఈయఁగా, అది రుద్రులకు మూఁడు వందల ముప్పదిమూడు గోవులను, ఆదిత్యులకు కూడ అన్నియే గోవులను ఉత్పాదనము చేసెను. ఇప్పటికి ఉత్పన్నములైన గోవులు ఏకోనసహస్ర సంఖ్యాకములు (999) అయినవి. అనంతరము ఆ గోవు తనతోఁగూడ గోవుల సహస్ర సంఖ్యను పూరించుటచే సహస్రగోవు లయ్యెను. ఇచట దేవసృష్టి గోసృష్టియు వరుసగా చూపఁబడినవి.

అర్థము : సహస్రేణ=సహస్ర గో దక్షిణచే, నః=మమ్ము, యాజయేతి=యజింపఁజేయుమని, తే దేవాః=ఆ దేవతలు, ప్రజాపతిమ్=ప్రజాపతిని గూర్చి, అబ్రువన్=పలికిరి. సః=ఆ ప్రజాపతి, అగ్నిష్టోమేన=అగ్నిష్టోమముచే, వసూన్=వసువులను, అయాజయత్=యజింపఁజేసెను. తే=ఆ వసువులు, ఇమం లోకమ్=ఈ భూలోకమును, అజయన్=జయించిరి. చ=మఱియు, తత్=ఆ గోధనమును, అదదుః=ఇచ్చిరి. సః ఉక్థ్యేన రుద్రాన్ అయాజయత్=ఆ ప్రజాపతి రుద్రులచే ఉక్థ్య నామక యాగమును చేయించెను. తే=ఆ రుద్రులు, అన్తరిక్షమ్=అంతరిక్ష లోకమును, అజయన్=జయించిరి. తత్ చ=ఆ గోధనమును కూడ, అదదుః=ఇచ్చిరి. సః=ఆ ప్రజాపతి, అతిరాత్రేణ=అతిరాత్రముచే, ఆదిత్యాన్=ఆదిత్యులను, అయాజయత్=యజింపఁజేసెను. తే=ఆ ఆదిత్యులు, అముం లోకమ్=స్వర్గలోకమును, అజయన్=జయించిరి. తచ్చ=ఆ గోధనమును కూడ, అదదుః=ఇచ్చిరి.

తాత్పర్యము : వసురుద్రాదిత్య దేవతలందఱు కలసి గోసహస్ర దక్షిణాక యజ్ఞమును చేయించుఁడని ప్రజాపతిని ప్రార్థించిరి. ఆ ప్రజాపతి దేవగణత్రయమును విభజించి మూఁడు దినములలో వారిచే వరుసగా అగ్నిష్టోమ యాగమును, ఉక్థ్య యాగమును, అతిరాత్ర యాగమును చేయించెను. వానిలో అగ్నిష్టోమము ద్వాదశ స్తోత్రములు కలది. ఉక్థ్య యాగము పంచదశ స్తోత్రములు కలది. అతిరాత్ర యాగము ఏకోనవింశ (19) స్తోత్రములు కలది. వారు తమయొద్దఁగల ఆ యా గోధనమును ఋత్విజులకు దక్షిణగా నొసఁగిరి. సహస్ర దక్షిణాక త్రిరాత్ర యాగమును చేయించిన విధము ఇచట చూపఁబడినది.

అర్థము : తత్ అన్తరిక్షమ్=రుద్రులు జయించిన ఆ యంతరిక్షము, వ్యవైర్యత=విశీర్ణ మయ్యెను. తస్మాత్=ఆ కారణమువలన, రుద్రాః=రుద్రులు, ఘాతుకాః=హింసకులు. అనాయతనాః హి=అంతరిక్ష రూప స్థానము లేనివారు కదా! హి=ఏ కారణమువలన, త్రిరాత్రస్య=త్రిరాత్రయాగముయొక్క, మధ్యమమ్ అహః=మధ్యమ దినము, శిథిలం వై=ఏదియో ఒక వైకల్యముచే శిథిలమే యైనదో, తస్మాత్=ఆ కారణమువలన, తత్=ఆ అంతరిక్షము, వ్యవైర్యత=విశీర్ణమైనది, ఇతి=అని, ఆహుః=అభిజ్ఞులు చెప్పిరి. అహ్నః=మధ్యమాహస్సుయొక్క దార్ఢ్యముకొఱకు, అశిథిలంభావాయ=అంతరిక్షము శిథిలము కాకుండుటకొఱకును, మధ్యమస్య అహ్నః=త్రిరాత్ర యాగముయొక్క మధ్యమాహస్సునకు, త్రైష్టుభమ్ ఆజ్యం భవతి=త్రైష్టుభ నామకమైన హోతయొక్క ఆజ్య శస్త్రము స్తుతింపఁ(పఠింపఁ)దగినదై యుండవలెను. సంయువాని సూక్తాని=సంయువ నామక సూక్తములను, శంసతి=పఠించ వలెను. షోడశినమ్=షోడశి నామక శస్త్రమును, శంసతి=స్తుతించవలెను.

తాత్పర్యము : రుద్రులు జయించిన అంతరిక్షము విశీర్ణ మాయెను. గృహరూప లోకసంస్థానము భగ్నమైనదని భావము. రుద్రులు తమకు స్థానమైన అంతరిక్షము భగ్నమైనందున కోపావిష్టులై అంతటను ప్రాణిహననము చేయువారైరి. త్రిరాత్రయాగ మధ్యమాహ స్సాధనముచే సంపాదించఁబడిన ఫల రూపమైన అంతరిక్షము భగ్నమైనది కనుక, అంతరిక్ష ప్రాప్తి సాధనమైన త్రిరాత్ర యాగ మధ్యమాహః క్రతువు ఏదియేని ఒక వైకల్యముచే శిథిలమైనదనియే కొందఱు అభిజ్ఞులు చెప్పిరి. కనుక మధ్యమాహస్సుయొక్క దార్ఢ్యముచే శైథిల్యమును పరిహరించుటకై మధ్యమాహఃక్రతువునకు త్రిష్టుప్ఛందస్క ఋక్కునం దుత్పన్నమైన త్రైష్టుభ మనెడి హోతయొక్క ఆజ్య శస్త్రమును పఠించవలెను. ఈ విధముగానే సంయునము లనెడి సూక్తములను, షోడశి నామక శస్త్రమును స్తుతించవలెను. ఇచట ఉక్థ్యరూప మధ్యమాహస్సునందు కొన్ని

శంసన విశేషములు విధించఁబడినవి.

5. అర్థము : తస్మాత్=వస్వాది దేవతలు అహస్త్రయముచే లోకత్రయ జయముకొఱకు అహస్త్రయ సంఘాతరూపమైన యాగము నను ష్ఠించుటవలన, త్రిరాత్రస్య=త్రిరాత్ర యాగమునకు, అగ్నిష్టోమః ఏవ=అగ్నిష్టోమమే, ప్రథమమ్ అహః=ప్రథమాహస్సు, స్యాత్=అగును. అథ=అనంతర(దిన)ము, ఉక్థ్యః=ఉక్థ్యక్రతువు. అథ=అనంతర(దిన)ము, అతిరాత్రః=అతిరాత్ర క్రతువు. ఏనమ్=ఈ త్రిరాత్ర యాగమును, ఏషాం లోకానామ్=ఈ భూరాది లోకములయొక్క, విధృత్యై=విశేష దార్ఢ్యము కొఱకు, అనుతిష్ఠేత్=అనుష్ఠించవలెను.

తాత్పర్యము : వసురుద్రాదిత్యులు లోకత్రయ జయముకొఱకు అహస్త్రయ సంఘాతరూప త్రిరాత్ర యాగమును మూఁడు దినములలో క్రమముగ ననుష్ఠించిరి. కావున, త్రిరాత్ర యాగముయొక్క ప్రథమ దినమునందు అగ్నిష్టోమమును, మధ్యమ దినమునందు ఉక్థ్యమును, తృతీయ దినమునందు అతిరాత్రమును లోకత్రయముయొక్క దృఢత్వముకొఱకు అనుష్ఠించవలెను. ఇంతవఱకు ఆఖ్యాయికను ప్రస్తుతించి, త్రిరాత్ర మధ్యమాహస్సునందు విశేషాంశములను విధించి, యిచట ఆ త్రిరాత్ర యాగముయొక్క అహర్విశేషములను శ్రుతి విధించినది.

6. అర్థము : ఏషాం లోకానామ్ అను సంతత్యై=ఈ భూరాది లోకములయొక్క అనుసంతతికొఱకు, అనూచీనాహమ్=ప్రతిదినము, అవ్యవచ్ఛిన్నాని=విచ్ఛిన్నములు కాని విధముగ, త్రీణి త్రీణి శతాని (త్రయస్త్రింశతమ్)=మూఁడు వందల ముప్పది మూఁడు గోవులను, దదాతి=ఋత్విజులకు దక్షిణగా నీయవలెను.

తాత్పర్యము : త్రిరాత్ర యాగకర్త త్రిరాత్ర యాగముయొక్క మూఁడు దినములలో ప్రతిదినము విచ్ఛిన్నములు కాని విధముగ మూఁడు వందల ముప్పదిమూఁడు చొప్పున గోవులను ఋత్విజులకొఱకు దక్షిణగా నీయవలెను. ఈ దక్షిణ ఈ భూరాది లోకములయొక్క అనుసంతతికొఱకు అగును. ఇచట దక్షిణ విధించఁబడినది. 'త్రీణి త్రీణి శతాని' అనునది త్రయస్త్రింశత్సంఖ్యకు ఉపలక్షణము.

7. అర్థము : దశతమ్=దశవర్గమును, న విచ్ఛిన్ద్యాత్=విచ్ఛిన్నము చేయరాదు. విరాజమ్=దశసంఖ్యను, న విచ్ఛినదాని ఇత్ ఇతి=విచ్ఛిన్నమే చేయునని, నేతుః అభిప్రాయః=గోవులను దక్షిణగా తీసికొనిపోవు నేతయొక్క అభిప్రాయము.

తాత్పర్యము : వేదికి దక్షిణ దిశయందు ఉన్నటువంటి గోవులను ప్రాగ్వంశ సదస్సుల మధ్యమునుండి ఉత్తర దిశకు దక్షిణకై తీసికొనిపోవునపుడు నేత పదేసి గోవులను ఒక వర్గముగా చేసి తీసికొనిపోవలెను. ముప్పదికి పైని మిగిలిన మూఁడు గోవులను చివరి దశకముతో చేర్చి తీసికొనిపోవలెను. ఒక్కొక్కమారు దశకము కంటె తక్కువగా గోవులను తీసికొని పోరాదు. దశసంఖ్య విరాడ్రూపము కనుక, (విరాట్టును) దశసంఖ్యను విచ్ఛిన్నము చేయునే చేయునని నేతయొక్క అభిప్రాయము. "దక్షిణానయనే న్యూనా దశధా నయేత్" అని సూత్రకారోక్త విషయము ఇచట విధించఁబడినది. దశానాం వర్గః దశత్. తం, దశతమ్.

8. అర్థము : అథ=అనంతరము, సహస్రతమీ యా ఆసీత్=గోవులయొక్క సహస్రసంఖ్యను ఏ గోవు పూరించెనో, తస్యామ్=ఆ గోవు విషయమున, ఇన్ద్రశ్చ=ఇంద్రుఁడును, విష్ణుశ్చ=విష్ణువును, వ్యవదేతామ్=కలహించుకొనిరి. 'విష్ణుః=విష్ణువు, అనయా=ఈ గోవుచే, ఇదం సహస్రమ్=ఈ సహస్రమును,వర్క్ష్యతే = స్వాధీనము చేసికొనును,' ఇతి=అని, సః ఇన్ద్రః=ఆ యింద్రుఁడు, అమన్యత=తలఁచెను. తస్యామ్=ఆ గోవు విషయమై, ద్విభాగే=రెండు భాగములందు, ఇన్ద్రః=ఇంద్రుఁడు, తృతీయే=మూఁడవ భాగమునందు, విష్ణుః=విష్ణువు, అకల్పేతామ్=వ్యవస్థను కల్పించుకొనిరి. తత్ వై=ఆ విషయము నుద్దేశించియే, ఏషా=ఈ, "ఉభా జగ్యథుః" ఇతి="ఉభా జగ్యథుః" అను ఋక్కు, అభ్యనూచ్యతే=(ఋగ్వేదమునందు) చెప్పఁబడుచున్నది.

తాత్పర్యము : ఏకోన సహస్ర సంఖ్యాకములైన గోవులు దక్షిణగా నీయఁబడిన యనంతరము ఆ ఏకోన సహస్ర (999) సంఖ్యను తనతో పూరించిన సహస్రతమి గోవు తనకే కావలెనని ఇంద్రుఁడును, తనకే కావలెనని విష్ణువును పరస్పరము కలహించుకొనిరి. విష్ణువు సహస్రతమియైన గోవును తీసికొని ఈ గోవుల సహస్రమును స్వాధీనము చేసికొనునని ఇంద్రుఁడు తలఁచెను. ఆ సహస్రతమియైన గోవు విషయమై ఇంద్రునకు రెండు

భాగములు, విష్ణువునకు మూఁడవ భాగము అని వ్యవస్థను కల్పించుకొనిరి. ఈ విషయము నుద్దేశించియే ఋగ్వేదమునందు "ఉభా జిగ్యథుః" అను ఋక్కు చెప్పఁబడినది. ఈ ఋక్కు ఇందు షష్ఠానువాకమునందు చెప్పఁబడును. గో సహస్రదానము బహుధా వికల్పిత మైనది. అది ఇచట ప్రస్తుతింపఁబడినది.

9. అర్థము : తామ్ ఏతాం వై=ఆ యీ సహస్రతమి గోవునే, అచ్ఛావాకః ఏవ=ఋక్కే, శంసతి=స్తుతించును.

తాత్పర్యము : పూర్వోక్తమైన సహస్రతమి గోవును ఋక్కే స్తుతించును. ఇచట ఋక్కునకు శంసన నియమము విధింపఁబడినది.

10 అర్థము: అథ=పక్షాంతరమున, యా సహస్రతమీ=సహస్రతమియైన గోవు ఏది కలదో, సా=అది, హోత్రే=హోతకొఱకు, దేయా=ఈయఁదగినది. హోతారమ్ అభి=హోతను, అభిలక్ష్యైవ=అభిలక్షించియే, అతిరిచ్యతే=అతిరిక్తమైనది యత్ అతిరిచ్యతే=ఏది అతిరిక్తమగుచున్నదో, అనాప్తస్య తస్య=పొందఁబడని (అతిరిక్తమైన) ఆ సర్వఫలమునకు, హోతా=హోత, ప్రాపయితా=పొందించునట్టి కర్త.

తాత్పర్యము : త్రిరాత్ర యాగమునందు ప్రతిదినము మూఁడు వందల ముప్పది మూఁడు గోవుల చొప్పున దక్షిణ ఈయఁగా మొత్తము ఏకోన సహస్రము (999) అగును. ఇఁక సహస్ర సంఖ్యను పూరించిన సహస్రతమి గోవు మిగులును యాగమునందు ఏ ద్రవ్యము మిగులునో, ఆ ద్రవ్యము హోత నుద్దేశించియే మిగిలి యుండునని నియమము. అనాప్త ఫలమునకు సర్వమునకు ప్రాపణకర్త హోత. వికల్పితములైన దానపక్షములందు ఇచట ప్రథమ పక్షము చూపఁబడినది. 'అథ' అను అవ్యయము పక్షాంతర వాచకము.

11. అర్థము : ఉన్నేత్రే=ఉన్నేత యను ఋత్విజునికొఱకు, దేయా ఇతి=ఈయఁదగినదని, అథ ఆహుః=కొందఱు అభిజ్ఞులు పక్షాంతరమును చెప్పిరి. ఏషా=సహస్రతమి గోవు, సహస్రస్య=గో సహస్రముయొక్క, అతిరిక్తా వా=అతిరిక్త వీర్యము కలది కదా!, ఉన్నేతా=ఉన్నేత యను ఋత్విజుఁడు, ఋత్విజామ్=ఋత్విజులలో, అతిరిక్తః=అతిరిక్త వీర్యము కలవాఁడు.

తాత్పర్యము : ఈ సహస్రతమి గోవు సహస్ర గోవులలో అతిరిక్త సామర్థ్యము కలది. ఋత్విజులలో ఉన్నేత యను ఋత్విజుఁడు అతిరిక్త వీర్యుఁడు. కావున ఈ సహస్రతమి గోవును ఉన్నేత కీయవలెనని కొందఱు చెప్పుచున్నారు. ఇది ద్వితీయ పక్షము.

12. అర్థము : సర్వేభ్యః సదస్యేభ్యః=సదస్సునందున్న సభ్యులందఱికి, దేయేతి=ఈ గోవు నీయవలెనని ఆహుః=కొందఱు చెప్పుచున్నారు.

తాత్పర్యము : "యావన్తో వై సదస్యా స్తే సర్వే దక్షిణ్యాః"='సదస్యు లందఱు దక్షిణ కర్హులు" అని మఱియొకచోట ఆమ్నాత మగుటవలన సదస్యులందఱికి ఈ గోవు నీయవలెనని మఱికొందఱు చెప్పుచున్నారు. ఇది తృతీయ పక్షము.

13. అర్థము : అథ=మఱియు ఉదాకృత్యా=యజ్ఞభూమినుండి వెలుపలకు తీసికొనివచ్చి, సా=ఆ గోవు, వశమ్=స్వవశముగా, చరేత్=(ఏ విధముగ)చరించునో, తథా కుర్యాత్ ఇతి=ఆ విధముగ చేయవలెనని, ఆహుః=చెప్పుచున్నారు.

తాత్పర్యము : ఈ గోవును యజ్ఞభూమినుండి వెలుపలకు తీసికొనివచ్చి అది స్వవశముగ సంచరించువిధముగ చేయవలెనని మఱికొందఱు చెప్పుచున్నారు. ఇది చతుర్థ పక్షము

14. అర్థము : అథ=మఱియు, బ్రహ్మణే చ=బ్రహ్మ యను ఋత్విజుని కొఱకును, అగ్నీధే చ=అగ్నీధుఁడను ఋత్విజునికొఱకును, దేయా ఇతి=ఈ గోవు ఈయఁదగినదని, ఆహుః=చెప్పుచున్నారు. ద్విభాగమ్=రెండుభాగములు, బ్రహ్మణే=బ్రహ్మ కొఱకు తృతీయమ్=మూఁడవ భాగము, అగ్నీధే=అగ్నీధునికొఱకు బ్రహ్మే=బ్రహ్మ, ఐన్ద్రిః వై=ఇంద్ర సంబంధియే. అగ్నీత్=అగ్నీధుఁడు, వైష్ణవః=విష్ణు సంబంధి. తౌ=ఆ ఇంద్ర విష్ణువులు, యథా=ఏ విధముగా, అకల్పేతామ్=వ్యవస్థ నేర్పఱచికొనిరో, తథైవ= ఆ విధముగానే, కుర్యాత్=చేయవలయును, ఇతి=అని, ఆహుః=చెప్పుచున్నారు.

తాత్పర్యము : బ్రహ్మ యను ఋత్విజునకు రెండు భాగములు. అగ్నీధ్రుఁడను ఋత్విజునకు మూఁడవ భాగము. బ్రహ్మ ఇంద్ర సంబంధియే. అగ్నీధ్రుఁడు విష్ణు సంబంధి. పూర్వము ఆ యింద్రుఁడు విష్ణువు ఈ గోవు విషయమున నే విధముగ వ్యవస్థను ఏర్పఱచుకొనిరో, ఆ విధముగ బ్రహ్మకు అగ్నీధ్రునకు భాగము నీయవలెనని మఱికొందఱు చెప్పుచున్నారు. ఇంద్ర విష్ణువులు ఏర్పఱచుకొనిన వ్యవస్థ 8 వ మంత్ర వ్యాఖ్యానమున వివరింపఁబడినది. ఇది పంచమ పక్షము.

15. అర్థము : అథ=మఱియు, యా=ఏ గోవు, కల్యాణీ=బహుక్షీరాది గుణములు కలదియో, బహురూపా=విచిత్రవర్ణములు కలదియో, సా=ఆ గోవు, దేయా=ఈయఁదగినది, ఇతి=అని, ఆహుః=చెప్పుచున్నారు.

తాత్పర్యము : ఈ సహస్రతమియైన గోవును ఏ ఒకరికిని ఈయరాదు. ఈ గోవునకు ప్రతినిధిరూపమైన గోవు నీయవలెను. ఆ ప్రతినిధిరూప గోవు కల్యాణియు, బహురూపయునై యుండవలెనని మఱికొందఱు చెప్పుచున్నారు. ఇది షష్ఠ పక్షము.

16. అర్థము : యా=ఏ గోవు, ద్విరూపా=శుక్ల కృష్ణ వర్ణములతో కూడియుండుటచే ద్విరూపయో, ఉభయత ఏనీ=రెండు పార్శ్వములందు శుక్లకేశములు కలిగియుండుటచే ఉభయత ఏనియో, సా=ఆ గోవు, సహస్రస్య పరిగృహీత్యై=సహస్ర సంఖ్యా పూర్తికొఱకు, దేయా ఇతి=ఈయఁదగినదని, ఆహుః=చెప్పుచున్నారు.

తాత్పర్యము : సహస్రతమి గోవునకు ప్రతినిధి రూపముగ సహస్రసంఖ్యా పూర్తికై మఱియొక గోవు నీయవలెను. ఆ యీయఁదగిన గోవు ద్విరూపయు ఉభయత ఏనియునై యుండవలెనని మఱికొందఱు చెప్పుచున్నారు. ఇది సప్తమ పక్షము.

17. అర్థము : (అస్మిన్=ఈ త్రిరాత్ర యాగమునందు,) సహస్రం స్తోత్రీయాః=సహస్ర సంఖ్యాక ఋక్కులు, విద్యన్తే=ఉంటున్నవి. సహస్రం దక్షిణాః=సహస్ర సంఖ్యాక గోవులు దక్షిణలు. సువర్గః లోకః=స్వర్గలోకము, సహస్ర సంమితః=(సుఖాధిక్యముచే) భూలోక సహస్రముతో సమానము. తత్ వై=ఆ కారణమువలననే, ఏతత్=ఈ త్రిరాత్ర యాగము, సహస్రస్య అయనమ్=సహస్ర సంఖ్యాక ఫలప్రాపకము. తత్=ఆ కారణమువలన, సువర్గస్య లోకస్య=స్వర్గలోకముయొక్క, అభిజిత్యై=ప్రాప్తికొఱకు, (ఇదమ్=ఈ త్రిరాత్రాఖ్య యాగకర్మ, యోగ్యమ్=యోగ్యమైనది.)

తాత్పర్యము : ఈ త్రిరాత్ర యాగముయొక్క మూఁడు దినములందు మొత్తము సహస్ర స్తోత్రీయములైన ఋక్కులు కలవు. సహస్ర సంఖ్యాక గోవులు దక్షిణలు. స్వర్గలోకము సుఖాధిక్యముచే భూలోక సహస్రముతో సమానమైనది. అందువలన ఇది సహస్ర సంఖ్యాక ఫలము నొసఁగునది. కావున స్వర్గలోక ప్రాప్తికొఱకు ఈ త్రిరాత్రయాగము యోగ్యమైనది. ఇచట సహస్ర దక్షిణోపేత త్రిరాత్రము ప్రశంసింపఁబడినది.

పంచమానువాకము సమాప్తము.

## అథ సప్తమకాణ్డే ప్రథమప్రపాఠకే షష్ఠోఽనువాకః

మూలము: [1]సోమో వై సహస్ర మవిన్ద త్తమిన్ద్రోఽన్వవిన్దత్తౌ యమో న్యాగచ్ఛ త్తావ బ్రవీదస్తు మేఽత్రాపీత్యస్తు హీ(3)ఇత్యబ్రూతాగ్ం స యమ ఏకస్యాం వీర్యం పర్యపశ్యదియం వా అస్య సహస్రస్య వీర్యం బిభర్తీతి తావబ్రవీదియం మమాస్త్వేత ద్యువయోరితి తావబ్రూతాగ్ం సర్వే వా ఏతదేతస్యాం వీర్యమ్ (౧)పరిస శ్యామో ఽగ్ంశమా హరామహా ఇతి తస్యామగ్ంశమాఽహరన్త [2]తామప్సు ప్రావేశయన్త్సోమాయో దేహీతి సా రోహిణీ పిఙ్గలైకహాయనీ రూపం కృత్వా త్రయస్త్రిగ్ంశతా చ త్రిభిశ్చ శతైః సహోదైత్తస్మాద్రోహిణ్యా పిఙ్గలయైకహాయన్యా సోమం క్రీణీయాద్య ఏవం విద్వాన్రోహిణ్యా పిఙ్గలయైకహాయన్యా సోమం క్రీణాతి త్రయస్త్రిగ్ంశతా చైవాస్య త్రిభిశ్చ (౨) శతైః సోమః క్రీతో భవతి సుక్రీతేన యజతే [3]తామప్సు ప్రావేశయ న్నిన్ద్రాయోదేహీతి సా రోహిణీ లక్ష్మణా పష్ఠౌహీ వార్త్రఘ్నీ రూపం కృత్వా త్రయస్త్రిగ్ంశతా చ త్రిభిశ్చ శతైః సహోదైత్తస్మా ద్రోహిణీం లక్ష్మణాం పష్ఠౌహీం వార్త్రఘ్నీం దద్యాద్య ఏవం విద్వాన్రోహిణీం లక్ష్మణాం పష్ఠౌహీం వార్త్రఘ్నీం దదాతి త్రయస్త్రిగ్ంశచ్చైవాస్య త్రీణి చ శతాని సా దత్తా(3) భవతి [4]తామప్సు ప్రావేశయ న్యమాయోదేహీతి సా జరతీ మూర్ఖా తజ్జఘన్యా రూపం కృత్వా త్రయస్త్రిగ్ంశతా చ త్రిభిశ్చ శతైః సహోదైత్తస్మా జ్జరతీం మూర్ఖాం తజ్జఘన్యామనుస్తరణీం కుర్వీత య ఏవం విద్వాఞ్జరతీం మూర్ఖాం తజ్జఘన్యామనుస్తరణీం కురుతే త్రయస్త్రిగ్ంశ చ్చైవాస్య త్రీణి చ శతాని సాఽముష్మిల్లోఁకే భవతి [5]వాగేవ సహస్రతమీ తస్మాత్(౪) వరో దేయః సా హి వరః సహస్రమస్య సా దత్తా భవతి